నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

శనివారం | మే 25, 2024 | www.navatelangana.com

విత్తనాలను అధిక ధరలకు అమ్మితే చర్యలు

నవతెలంగాణ-చెన్నారావుపేట

విత్తనాల డీలర్లు అధిక ధరలకు విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని రైతు వేదికల్లో డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వానకాలం సమీపిస్తున్న నేపథ్యంలో విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. పత్తి విత్తనం ఒక్కో రకం, ఒక్కో లక్షణంతో ఉంటుందని తెలిపారు. వర్షాలు ఎక్కువ కురిసినప్పుడే విత్తనాలను విత్తుకోవాలని రైతులకు సూచించారు. పత్తి పంట దిగుబడి వాతావరణ పరిస్థితులు యజమాన్య పద్ద తులపై ఎక్కువ శాతం ఆధారపడి ఉంటుంద న్నారు. రకాలను బట్టి దిగుబడి ఉంటుందన్న విషయాన్ని రైతులు గమ నించాలన్నారు. ప్రతి పది ప్యాకెట్ల కొనుగోలులో 3-4 రకాలను ఎంచుకోవాలని సూచించారు. ఎమ్మార్పీ రేటు కంటే ఎక్కువ ధరలకు విత్తనాలు అమ్మితే వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.



విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు తప్పని సరిగా రసీదు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రఘు, స్మిత, వినయ్, సంపత్ పాటు డీలర్లు పాల్గొన్నారు.



అధిక ధరలకు విత్తనాలు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్

నవతెలంగాణ-వరంగల్

అధిక ధరలకు విత్తనాలను అమ్ముతున్న షాపు యాజమానులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. వరంగల్ కలెక్టరేట్‌లో తెలంగా ణ రైతు సంఘం ఆధ్వర్యంలో డిఆర్ఓ కే శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్, సంఘ సలహాదారులు సోమ రామమూర్తి మాట్లా డుతూ రైతులు విత్తనాలు సీజన్ ప్రారంభం అవుతున్నది రైతులు విత్తనాలు షాప్‌ల వద్ద బార్లు తీరుతున్నారు. దీనివల్ల షాప్ యజమానులు ఇష్టమొచ్చిన రీతిలో అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తున్నప్పటికీ వ్యవసాయ అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లాలోని అనేక విత్తనాల షాపు యజమానులు విత్తనాలు దొరకవని కృత్రిమ కొరత సృష్టిస్తూ రైతుల నుంచి అడ్వాన్స్‌లు తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని వాపోయారు. వెంటనే వ్యవసాయ శాఖ పూర్తి స్థాయిలో పర్యవేక్షించి నకిలీ, అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వార ఓదెల రాజయ్య, ఊరటి హంసల్ రెడ్డి,నల్ల విజేందర్ రెడ్డి, సిరుల రవీందర్, మొకిడే పేరయ్య, తదితరుల పాల్గొన్నారు.



పాఠశాలల్లో అభివృద్ధి పనుల పరిశీలన

నవతెలంగాణ-నర్సంపేట

పట్టణంలోని జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాల, మండల ప్రజాపరిషత్ పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. బాలుర పాఠశాలలో అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించి నిర్థిష్ట గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. మండలంలోని మహేశ్వరం గ్రామంలోని పరమేశ్వరి సహకార పరిపతి సంఘంలో తయారు చేస్తున్న పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేయనున్న యూనిఫామ్‌లను, టీఎల్ఎఫ్‌లు నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. ఇప్పటి వరకు మహిళ సంఘాల ద్వారా 50 శాతం యూనిఫామ్‌లను కుట్టించి ఉపాధి కల్పిస్తున్నామన్నారు. యూనిఫామ్ దుస్తులను జూన్ 10వ తేదిలోపు మొత్తం సరఫరా చేయాలన్నారు.ఈ సందర్భంగా ట్రైనీ ఐఎస్ఎఫ్ రేవంత్ చంద్ర, డీఆర్‌డీవో కౌసల్యదేవి, నోడల్ అధికారి సారయ్య తదితరులు పాల్గొన్నారు.



పాలకూరి అశోక్‌కు బీఎస్పీ మద్దతు

- జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మదన్‌కుమార్

నవతెలంగాణ-కాశిబుగ్గ

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తెలంగాణ ఉద్యమ కారుడు, బహుజన నాయకుడు పాలకూరి అశోక్‌కుమార్‌కు బీఎస్పీ మద్దతు ఇస్తున్నట్లు ఆపార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గుండాల మదన్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కాశిబుగ్గలోని బీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గుండాల మదన్‌కుమార్ మాట్లాడారు. అశోక్ గెలుపు కోసం డీఎస్పీ నాయకులు కార్యకర్తలు పని చేయాలని సూచించారు. నిరుద్యోగ యువత కోసం పోరాటాలు చేసి జైలు జీవితం గడిపిన అశోక్‌కు బీఎస్పీ మద్దతు తెలపడం పట్ల బీఎస్పీ అధినేత మాయావతి, రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో బీఎస్పీ నాయకులు జన్ను అనిల్,, చింతం సామ్యూల్, మహేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

-వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్

నవతెలంగాణ-ఖానాపురం

వర్షాకాలం ప్రారంభం కావడంతో ఫర్టిలైజర్, పెస్టిసైడ్ షాప్ యజమానులు రైతులకు నాణ్యత లోపంతో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి, ప్రభుత్వం ఆమోదం పొందని నకిలీ విత్తనాలను రైతులకు విక్రయిస్తే ప్రభుత్వ పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మండలంలోని ఫర్టిలైజర్, పెస్టిసైడ్ షాపులలో శుక్రవారం తనిఖీ నిర్వహించారు. తనిఖీలో భాగంగా ప్రభుత్వంతో ఆమోదం పొందిన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని, విత్తన చట్ట నిబంధనలకు లోబడి రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని హెచ్చరించారు. జీలుగ విత్తనాలు కేవలం ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో మాత్రమే అందుబాటులో ఉన్నాయని, మండలంలో ఎక్కడ జీలుగ విత్తనాలు ఇంకా అందుబాటులోకి రాలేదని అన్నారు. జీలుగ విత్తనాలు మొలుక శాతం పరీక్షకై ప్రయోగశాలకు పంపుతున్నామని తెలిపారు. త్వరలోనే జీలుగ విత్తనాలు రైతులకు అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై నజర్

ఆకస్మిక తనిఖీలతో పెరిగిన వేగం

జిల్లాస్థాయిలో కొనుగోళ్లను స్వయంగా సందర్శిస్తున్న కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెరిగింది. జిల్లాస్థాయిలో కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు ధాన్యం కొనుగోళ్లను స్వయంగా సందర్శించి వేగవంతం చేస్తున్నారు. వరంగల్, హన్మకొండ, జనగామ, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో కలెక్టర్లతో పాటు సివిల్ సప్లయిస్ డీఎంలు సైతం ఆకస్మిక తనిఖీలు చేస్తూ ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచడమే కాకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలి స్తున్నారు. అకాల వర్షాలతో ధాన్యం తడిసి నష్టం వాటిల్లుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు చకచకా కొనుగోళ్లలో వేగం పెంచడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో వేగం పెరిగింది. రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరుగుతుండటంతో అకాల వర్షాలకు ధాన్యం తడిచిపోయి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిన విషయం విదితమే. ప్రతి గింజ కొనుగోలు చేస్తామని ప్రభుత్వం, ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రకటనలు చేస్తున్నా, కొనుగోళ్లలో వేగం లేకపోవడంతో కేంద్రాల్లోనే కుప్పలుగా ధాన్యం నిల్వలు పేరుకుపోయి మూడ్రోజుల క్రితం కురిసిన అకాల వర్షాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై అధికారులను కొనుగోళ్లలో వేగవంతం చేయాలని ఆదేశించడంతో వారం రోజులుగా కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్లతో పాటు అడిషనల్ కలెక్టర్లు, సివిల్ సప్లయిస్ డీఎంలు క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోళ్లలో వేగాన్ని పెంచారు.

కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను అకాల వర్షాల నేపథ్యంలో అప్రమత్తం చేస్తూ ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి మిల్లులకు తరలించాలని సిబ్బందిని పుర మాయిస్తున్నారు. వరంగల్ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉమ్మడి వరంగల్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ పి.గోపి స్వయంగా సందర్శించారు. జూన్ మొదటి వారంలో కొనుగోళ్లను పూర్తి చేయాలని ఆదేశించారు. వరంగల్ జిల్లాలోని ఖానాపూర్ మండలంలో పలు కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పి. ప్రావీణ్య సందర్శించి కొనుగోళ్లను పరిశీలించారు. అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడిచిపోకుండా టార్పలిన్లు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. జనగామ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల చివరి దశకు చేరుకున్నాయి. మూడ్రోజుల క్రితం అకాల వర్షాలకు వర్దన్నపేట మండలం ఇల్లంద వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం తడిసిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. బచ్చన్నపేట మండలం, నర్మెట్ట, రఘునాథపల్లి, చిల్పూరు మండలాల్లో కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ సందర్శించారు. ధాన్యం కొనుగోళ్ల వివరాలు అడిగి తెలుసుకొని కొనుగోళ్లలో వేగం పెంచాలని సూచించారు. మండలంలోని పలు రైస్ మిల్లులను సైతం ఆయన సందర్శించారు. చిల్పూరు మండలంలోని పలు కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ సందర్శించారు. ధాన్యం బస్తాలను త్వరితగతిన మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ములుగు జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో తూకంలో కోతలు విధించవద్దని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు వుండొద్దని, వెంటనే మిల్లులకు తరలించా లన్నారు. అకాల వర్షాలు కురిసే అవకాశమున్నందునా రైతులను కూడా అప్రమత్తం చేయాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడిచిపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసు కోవాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశించారు. కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.



మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రజా సమస్యలపై నిర్విరామంగా పోరాడుతూ ప్రజా గొంతుకైనా తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ ఎన్నికల భారీ మెజార్టీతో గెలిపించాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరు దిలీప్ గౌడ్ కోరారు. పర్వతగిరి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ నాయకులతో పట్టభద్రుల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నీరటి ప్రశాంత్, పిట్టల రంజిత్, చీకటి రాజేష్, నూనె మనీ, లోకేష్, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని భట్టుతండా, ఎన్‌జి తండాలలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాసాని యాకూబ్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాసాని భిక్షపతి, సురేష్, గోపి, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోరుతూకాంగ్రెస్ నాయకులు గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు. మాజీ పీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ బాలాజీ నగర్‌లో పట్టభద్రుల ఇంటికి వెళ్లి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎనమల అధ్యక్షుడు సౌరం అభిలాష్, నాయకులు పస్తం శంకర్, ఎస్ కే జావీద్, పులిచెరు రాధాకష్ణ, పురాణం రవి, గటిక రమేష్, మోటం సురేష్, పస్తం రాములు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని గోపన పల్లిలో కాంగ్రెస్ మండల మైనార్టీ సెల్ సీనియర్ నాయకుడు మహ బూబ్ పాషా తల్లి బీపాషా శు క్రవారం మృతి చెందింది. శుక్రవారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో చౌటపల్లి సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్, గోపనపల్లి అనంతారం గ్రామ పార్టీ అధ్యక్షులు నాగర్జున, దేవేందర్, గోపనపల్లి దేవస్థానం చైర్మన్ రాధిక, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, మాజీ ఎంపీటీసీ ఎస్కే మొహమ్మద్ అలీ, మండల్ ఎస్సీ సెల్ కన్వీనర్ నరకుడు రవీందర్ ఉన్నారు.

అనుమతి లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

జిల్లా విద్యాశాఖ అధికారికి ఏఐఎస్‌బీ వినతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నగరంలో నిర్వహిస్తున్న పాఠశాల కళాశాలలకు తగిన చర్యలు తీసుకోవాలని అఖిలభారత స్టూడెంట్ బ్లాక్ (ఏఐఎస్‌బీ) నాయకులు విద్యాశాఖ అధికారులను కోరారు. శుక్రవారం ఏఐఎస్బి నాయకులు వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ శివనగర్‌లో అనుమతి లేకుండా సీబీఎస్ఈ బోర్డు తగిలించుకొని విద్యార్థులను మోసం చేస్తున్న ఏకశిలా పాఠశాల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏకశిలా ఈ టెక్నో స్కూల్‌కి సిబిఎస్ఈ పేరుతో విద్యార్థుల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని



ఆరోపించారు. కార్యక్రమంలో ఏఐఎస్బి నాయకులు మోహన్, ప్రవీణ్, వినయ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య

నవతెలంగాణ-నర్సంపేట

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అధి కారులను ఆదేశించారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్ యార్డును కలెక్టర్ సందర్శించారు. వర్షాలు సమీపిస్తున్నందున ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం నిర్వాహకులైనా పీఏసీఎస్, ఐకేపీ, ఎఫ్‌పీవో సంఘాలు బాధ్యతతో వేగవంతంగా కాంటాలు పెట్టి ఎప్పటికప్పుడు లారీలలో తరలించా లన్నారు.ఇప్పటి వరకు మార్కెట్ యార్డుకు 50 శాతం వచ్చిన ధాన్యాన్ని మిల్లులకు పంపిచ మన్నారు. వర్షాలతో తడిసి ధ్యానం బాయిల్డ్ మి ల్లులు ట్యాగ్ చేసి వంద శాతం కొనుగోలు చేస్తామని కలెక్టర్ చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ట్రైనీ ఐఎఫ్ఎస్ రేవంత్ చంద్ర, డీఆర్‌డీవో కౌసల్యా దేవి, జిల్లా పౌరసరఫరా అధికారి శివప్రసాద్ రెడ్డి, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ సంధ్యారాణి, డీసీవో సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఖానాపురం : ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయడంతో పాటు 100శాతం ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ బాయిల్డ్ రైస్ మిల్లర్లతో మాట్లాడి అకాల వర్షాల వలన తడిసిన ధాన్యాన్ని ఎలాంటి కటింగ్ లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పారు. రాబోవు విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఐకెపి సెంటర్ల సహకారంతో స్కూల్ యూనిఫామ్స్ కుట్టించి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జూన్ మొదటి వారంలోపు దుస్తులు పంపిణీ చేస్తామని 50శాతం పని పూర్తయి కొన్ని స్కూళ్లకు దుస్తులు పంపిణీ చేశామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో జరిగే అభివద్ధి పనులను పరిశీలించామని, పనులు చివరి దశకు వచ్చాయని, త్వరలో పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. గ్రేడ్ వన్ ధాన్యాన్ని సైతం కామన్ ధాన్యంగా మిల్లర్లు దిగుమతి చేసుకుంటున్నారని రైతులు కలెక్టర్‌కు విన్నవించుకోగా.. వ్యవసాయ శాఖ నుండి సర్టిఫై చేసిన విధంగానే రైస్ మిల్లర్లు ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. అలాంటి సమస్యలు తలెత్తితే ప్రత్యేక అధికారులతో రైస్ మిల్లులను తనిఖీ చేయిస్తామన్నారు. అనంతరం కొనుగోలు కేంద్రంలో పోసిన ధాన్యాన్ని పరిశీలించి, రైతుతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులు ఇబ్బందులకు గురి కాకుండా ధాన్యం కొనుగోలులో సమస్యలు తలెత్త కుండా వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఓ శివప్రసాద్, డిసిఓ సంజీవరెడ్డి, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, డిటి స్వప్న, క్వాలిటీ కంట్రోలర్ రాజయ్య తాసిల్దార్ కిరణ్ కుమార్, వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్, సీఈవో ఆంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

రాకేష్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

పట్టభద్రుల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి గెలుపు కోరుతూ శుక్రవారం 17వ డివిజన్‌లో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 17వ డివిజన్ కార్పొరేటర్ గద్దె బాబు, పరకాల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ కత్తెరపల్లి దామోదర్ మాట్లాడుతూ విద్యావంతుడు ప్రజా సమస్యలపై, విద్యార్థుల, ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే వ్యక్తి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రసాద్, జనుపాల రాంబాబు, పసునూరి వీరస్వామి, నెల్లుట్ల రాజు, యుగంధర్‌పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులు ఆలోచించి ఓటేయాలని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా నాయకుడు కేతిరి రాజశేఖర్ కోరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కోరుతూ 14వ డివిజన్‌లో బాలాజీ నగర్ సుందరయ్య నగర్ ఎస్సార్ నగర్ తదితర ప్రాంతాలలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పత్రి రాజ పోశాలు, పస్తం యాదగిరి, కొంగరి సుదర్శన్, గంధం గోవిందు, పున్నం ప్రభాకర్, తూర్పాటి సంపత్, పస్తం రాజేష్, కిరణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : పట్ట భద్రుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ మండల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జిలు బాల్నే వెంకన్న, బుర్రి తిరుపతి కోరారు. రాకేష్‌రెడ్డి గెలుపు కోసం మండల పరిధిలోని పాపయ్యపేట గ్రామంలో పట్ట భద్రులను కలిసి ఓట్లు అభ్య ర్థించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, జునుతుల మహేందర్ రెడ్డి, హంస విజయ రామరాజు, కుమారస్వామి, గటయ్య వీరస్వామి, కుమ్మరస్వామి, కన్నం సత్య, చిట్టే శ్రీనివాస్ పాల్గొన్నారు.



గీసుకొండ : చదువుకున్న మేధావి బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి ప్రశ్నించే గొంతుకను అధిక మెజార్టీతో గెలి పించుకోవాలని మండల యూత్ అధ్యక్షుడు సిరిసె శ్రీకాంత్ అన్నారు. మండలంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో శ్రీకాంత్ మాట్లా డుతూ బ్లాక్ మెయిలర్ అయిన తీన్మార్ మల్లన్న గెలిపించ ఎకుంటే విద్యా వంతులు తమ ఆత్మ గౌరవాన్ని కోల్పోయినట్టే అని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కిందని విమర్శించారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి నేడే చివరి రోజు

వరంగల్ : పోస్టల్ బాలేట్ వినియోగానికి నేడే (శనివారం) చివరి రోజని జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య నేడొక ప్రకటనలో తెలిపారు. పట్టభ ద్రుల ఉప ఎన్నికల సందర్భంగా వరంగల్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు వరంగల్ ఎల్‌బీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో శుక్రవారం వరకు 143 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నట్లు తెలిపారు.పోస్టల్ బాలెట్ పొందిన ఓటరు తిరిగి ఈ నెల 27న జరుగనున్న పోలింగ్ ప్రక్రియలో ఓటు హక్కు వినియోగానికి అవకాశం లేదని కలెక్టర్ తెలిపారు.

ఎస్సీ గురుకులాల్లో ఇంటర్‌కు దరఖాస్తులు

పర్వతగిరి : ఎస్సీ గురుకుల సొసైటీ పరిధిలోని నాన్ సీవోఈ విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి జూనియర్ ఇంటర్‌లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిసిఓ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పర్వతగిరి ప్రిన్సిపాల్ ఆర్.సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 24నుంచి 31వరకు గురుకుల సొసైటీ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, హెచ్ఈసీ, వొకేషన్ కోర్సుల్లో సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు.

కల్తీ విత్తనాలు, మందుల నుంచి కాపాడాలి

రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తల చందర్‌రావు

నవతెలంగాణ-కాశిబుగ్గ

నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులు, నకిలీ ఎరువుల నుంచి పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టి రైతులను నష్టాల నుంచి కాపాడాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్‌రావు కోరారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం నాయకులు వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను, పోలీస్ కమిషనర్‌ను కలిసివినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్‌రావు మాట్లాడుతూ తొలకరి సాగుకు రైతులు సిద్ధమవుతున్న తరుణంలో వ్యాపారం ముసుగులో కొందరు ప్రభుత్వ అనుమతి లేని విత్తనాలను, ట్రూత్ ఫుల్ విత్తనాలను, కాలం చెల్లిన విత్తనాలను ఆకర్షణీయమైన బొమ్మలతో ముద్రించిన ప్యాకెట్లలో, బాటిల్లలో నింపి రైతులను ఆకర్షింపజేసేలా రైతంగాన్ని పెద్ద మొత్తంలో దోపిడీ చేసి నష్టపరిచేలా ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాషిపాక రమేష్, కార్యదర్శి కూసం సంపత్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు బాల్నుకురి నర్సయ్య, లాడే గోపాల్ రావు, బేంబిరి ఆనందరావు, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
శనివారం | మే 25, 2024 | www.navatelangana.com

విద్యార్థి, నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

- **కేటీఆర్ తక్షణమే పట్టభద్రులకు క్షమాపణలు చెప్పాలి**



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా
కాకతీయ యూనివర్సిటీ, ఓయూ ఇతర ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో చదివిన పట్టభద్రులను పల్లిబఠానీలతో పోల్చినందున ఆ వ్యాఖ్యలను నిరసిస్తూ మాజీమంత్రి కేటీఆర్ వెంటనే పట్ట భద్రులకు క్షమాపణ చెప్పాలని శుక్రవారం కే యూ మొదటిగేటు వద్ద నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మేడారపు సుధాకర్, తాళ్లపల్లి నరేష్‌గౌడ్‌లు మాట్లాడుతూ ఉస్మానియా కాకతీయ యూనివర్సిటీలో చదివిన పట్టభద్రులంతా ప్రపంచ మేధావులుగా ఐఏఎస్, ఐపీఎస్ లుగా, కానిస్టేబుల్ నుంచి డిఎస్పిల వరకు ప్రభుత్వ ఉపాధ్యాయుల నుంచి విశ్వవిద్యాలయ ఆచార్యుల వరకు ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తూ ప్రజాసేవ చేస్తుంటే కేసీఆర్ వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు మేధావులు యొక్క చదువును కించపరచడం క్షమించరాని నేరమని ఆయన మండిపడ్డారు. కేటీఆర్ తండ్రి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కూడా ఓయూలో పట్టభద్రుడు అన్న సంగతి మర్చిపోయి మాట్లాడటం వారి అవివేకమని విమర్శించారు.
మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ధర్మ సింగ్, మాజీ లోక్ సభ స్పీకర్ శివరాజ్ పాటిల్, మాజీ గవర్నర్ వీఎస్.రమాదేవి, మాజీ కేంద్రమంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ జైపాల్ రెడ్డి వంటి ఉత్తమ రాజకీయ నేతలను, హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయమూర్తులను, మేధావులను అందించినటువంటి ప్రభుత్వ యూనివర్సిటీలను పల్లి బఠానీలతో పోల్చటం కేటీఆర్ దిగజారుడు రాజకీయానికి నిదర్శనం అన్నారు. బిట్స్ పిలానీలో చదివిన వాళ్లు వ్యాపారస్తులు అవుతారే కానీ ప్రజాసేవకులు కాలేరని వారు పేర్కొన్నారు.
వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి బిట్స్ పిలానీలో చదివిన రాకేశ్ రెడ్డి ని ఓడించి ఓయూ, కేయూలో చదివిన పట్టభద్రుడు తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించి కేటీఆర్ కు బుద్ధి చెప్పాలని డాక్టర్ మేడారపు సుధాకర్, తాళ్లపల్లి నరేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నాయకులు మేడిపల్లి ప్రవీణ్, పోలిపాక అనిల్, మాచర్ల అఖిల్, రాజ్ కుమార్ కోడం సాయిరాం, జోగు కిష్ణ, అరుణ్ కుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను గెలిపించుకుందాం



నవతెలంగాణ-సుబేదారి
ప్రజా సమస్యల పరిష్కారానికై కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తీన్ మార్ మల్లన్నను గెలిపించుకుందాం అని టీపిజెఎంఎ రాష్ట్ర అధ్యక్షులు గౌరి సతీష్ అన్నారు. శుక్రవారం హరిత హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో తీన్మార్ మల్లన్నను గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యావంతులమైన మనం నిర్ణయం తీసుకోవలసిన సమయం ఆసన్నమైందని గత పదేళ్లుగా జూనియర్ కళాశాలల సమస్యలను, అందులో పనిచేస్తున్న అధ్యాపకుల సమస్యలను, విద్యార్థులకు అందాల్సిన ఉపకార వేతనాలు, ట్యూషన్ ఫీజులను అందించకుండా వారిపై చదువులకు అడ్డంకి సృష్టించిన వారికి క్రరుకాల్చి వాత పెట్టాలన్నారు. రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంలో ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదని, కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కుకర్మాగారం ఏర్పాటు, ఖమ్మం జిల్లాలోని 211 గ్రామాలను ఆంధ్రాలో కలపడం కాని, భద్రాద్రి రామయ్యకు రూపాయి బడ్జెట్ కేటాయించని వారికి ఓటు అడిగే హక్కు ఉన్నదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వద్దిరాజు సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ సెక్రెటరీ పార్థసారధి, సెక్రెటరీ జక్కుల రాజు, ఉపాధ్యక్షులు యం.కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజిరెడ్డి, శివకుమార్, సురేందర్‌రెడ్డి, కర్ణాకర్, నరేందర్, ప్రయివేటు జూనియర్ కళాశాలల యాజమాన్య సభ్యులు పాల్గొన్నారు.
పరకాల : నల్గొండ-ఖమ్మం-వరంగల్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ నాయకులు తీన్మార్ మల్లన్నకి మొదటి ప్రాధాన్యతగా గుర్తించి ఓటేయాలని కాంగ్రెస్‌పార్టీ నాయకులు మడికొండ శీను అన్నారు. శుక్రవారం పట్టణంలోని 46, 47, 53 ,59 పోలింగ్ బూత్‌ల్లోని పరిధిలోని పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకే ఓటేసి గెలిపించుకోవాల్సిన ప్రాధాన్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మడికొండ సంపత్, పావుశెట్టి వెంకన్న, రంజాన్ అలీ ,మచ్చ సుమన్, తిరుపతి, స్వాతి, విద్యాసాగర్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

హౌజుబుజుర్గులో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-ఆత్మకూరు
ఖమ్మం-నల్గొండ-వరంగల్ ఎమ్మెల్సీ ఉపఎన్నికల సందర్భంగా మండలంలోని హౌజుబుజుర్గులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగు రాకేష్‌రెడ్డి గెలుపుకై మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని బీఆర్ఎస్ శ్రేణులు పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గుండెబోయిన బాలకృష్ణ, మాజీ వార్డు సభ్యులు డాక్టర్ హుస్సేన్, దుప్పటి శంకర్, జిల్లా బిఆర్ఎస్వీ నాయకులు వర్షం మధుకర్, మండల నాయకులు రవి, రాజు, కర్ణాకర్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

తేలుకుట్టి విద్యార్థి మృతి



నవతెలంగాణ-ఎల్కతుర్తి
మండలంలోని దామెరలో తేలుకుట్టి 9వ తరగతి విద్యార్థి శ్యామ్‌సింగ్ మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. తడిసిన వడ్లు, బండపై ఆరపోస్తుండగా తేలు కుట్టడంతో తండ్రి రాంసింగ్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా మృతి చెందాడు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-శాయంపేట
ఇటీవల కురిసిన అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని శాయంపేట, ప్రగతి సింగారం గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన సందర్శించి పరిశీలించారు. స్థానిక రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ జిల్లా నాయకులు పెద్దిరెడ్డి కిష్టారెడ్డి, బలవంతుల రాజు, ప్రవీణ్, రైతులు అనిల్, అశోక్, నాగరాజు పాల్గొన్నారు.

విరబూసిన ఫుట్బాల్ లిల్లీ ఫ్లవర్

నవతెలంగాణ-శాయంపేట
మండలంలోని పెద్దకొడపాక గ్రామానికి చెందిన వన ప్రేమికుడు కోమనేని రఘు ఇంట్లో ఫుట్బాల్ లిల్లీ ఫ్లవర్ (స్కాడోక్సస్ మల్టీఫ్లోరస్) అనే మొక్కలు పుష్పాలను విరబూసాయి. ఫుట్‌బాల్ ఆకారంలో అందంగా కనిపించే పువ్వులు, మే మాసంలో ఈ మొక్కలు పుష్పాలు పూస్తుండడంతో మే పుష్పము అని పిలుస్తున్నట్లు రఘు తెలిపారు. 63 మొక్కలు ఒకేసారిగా పువ్వులు పూయడంతో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో వచ్చి వీక్షించారు.

రాకేష్‌రెడ్డిని గెలిపించాలని ఎన్ఆర్ఐల విజ్ఞప్తి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా
తెలంగాణలో ఉమ్మడి నల్గొండ-వరంగల్-ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం పట్టభద్రులను కోరారు. హనుమకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో మాత్రమే కాకుండా, రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్ర మేనని, కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని అనిల్ గుర్తుచేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో యావత్ తెలంగాణ ప్రజలకు అండగా ఉండి పోరాడే రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు.

భార్య కాపురానికి రావడం లేదని యువకుడి ఆత్మహత్య



నవతెలంగాణ-హసన్‌పర్తి
భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపం చెందిన యువకుడు ఉరివేసు కొని ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం కేయూ పోలీసుస్టేషన్ పరిధి ఆనంద్‌నగర్ కాలనీలో చోటు చేసుకుంది. కేయూ ఇన్‌స్పెక్టర్ సంజీవ్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ఆనంద్‌నగర్ కాలనీలో నివసిస్తున్న ములుగు జిల్లా వెంకటాపురం మండలం సింగారకుంటకు చెందిన గోళి నితిన్ ఏడాది క్రితం ఓ యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. గత కొంత కాలంగా వారి దాంపత్య జీవితంలో తరుచు గొడవలు జరుగుతున్నాయి.
ఈ క్రమంలోనే నితిన్ భార్య పుట్టింటికి వెళ్లడంతో మనస్థాపం చెందిన నితిన్ టవల్‌తో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని తండ్రి గోళి రవి తెలిపారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కేయూ ఇన్‌స్పెక్టర్ సంజీవ్ తెలిపారు.


జూన్ వరకు పాఠశాలల ముస్తాబు పూర్తి కావాలి

- **హనుమకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్**



నవతెలంగాణ-హసన్‌పర్తి
జూన్ వరకు పాఠశాలల ముస్తాబు పూర్తి కావాలని హనుమకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులనుఆదేశించారు.మండలంలోనిహరిశ్చంద్రనాయక్ తండా, అర్వపల్లి, బైరాన్‌పల్లి, కొత్తపల్లి గ్రామాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలను శుక్రవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆదర్శ పాఠశాలల్లో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలు పున:ప్రారంభ సమయం వరకు విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పనులను పూర్తిచేసేలా చర్యలుతీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌వెంట మండల ప్రత్యేక అధికారి, పీడీ, ఎంపీడీఓ, ఎంపీవో రవిబాబు, తహశీల్దారు చల్ల ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

గ్యాస్ సిలిండర్‌పై అదనపు వసూళ్లు - పట్టించుకోని సివిల్ సప్లై అధికారులు



నవతెలంగాణ-ఆత్మకూరు
మండలంలోని ఓ గ్యాస్ ఏజెన్సీల నిర్వహకులు ప్రజలకు భారంగా ప్రతి సిలీండర్‌పై రూ. 30 నుంచి రూ.50 వరకు అధికంగా వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం సిలీండర్ రీఫిల్లింగ్ ఖరీదు రూ.874 ఉండగా ఇందులోనే గ్యాస్ ఏజెన్సీలకు డెలివరీబాయ్‌లకు ప్రభుత్వం కమీషన్, డెలివరీ చార్జీలు అందిస్తున్నది. అయితే ఏజెన్సీలు మాత్రం ప్రతీ సిలీండర్‌కు రూ.900 నుంచి రూ.920 వరకు వసూలు చేస్తున్నారు. ఓ ఏజెన్సీ నిర్వహకులు దూరంతో సం బంధం లేకుండా అధికవసుళ్లకు పాల్పడుతున్నారనేది బహిరంగనే వినిపిస్తుంది. ఇంతా జరుగుతున్నా సివిల్ సప్లై అధికారులు పర్యవేక్షణ, తనిఖీలు చేయడం లే దని మండల ప్రజలు విమర్శిస్తున్నారు.

డెలివరి బాయ్స్‌కి చార్జీలు చెల్లించాలా..?
ఇండియన్ ఆయిల్, బీపిసిఎల్, హెచ్‌పిసిఎల్ కంపెనీలకు చెందిన డిస్ట్రిబ్యూటర్లు ప్రజల నివాసాలకు దూరంగా గోడౌన్‌లను ఏర్పాటు చేసుకొని సిలిండర్లను సరఫరా చేయాలి. సాదారణ డిస్ట్రిబ్యూటర్లు తమ గొడౌన్ పరిధిలో చుట్టూ 5 కిలో మీటర్ల దూరం వరకు సిలిండర్ ఖరీదుపై అధికంగా వసూలు చేయకుండా అందించాల్సిఉంది. గోదాం వద్దకు లబ్దిదారులు వెళ్లి సిలిండర్ తీసుకున్నట్లయితే ఖరీదుపై రూ.12 లబ్దిదారునికి తగ్గించి అందించాలి అని జీవోలో చెప్పున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 0 నుంచి 15 కిలో మీటర్లలోపు సిలిండర్ పంపిణీకి ఎలాంటి అధిక ఖరిదు చెల్లిచవలసిన అవసరం లేదు. అదే విదంగా 16 కిలో మీటర్ల నుంచి 30 కిలోమీటర్ల వరకు సిలీండర్ సరఫరా చేస్తే రూ. 10లు, 30 కిలోమీటర్ల కంటే అధిక దూరం సరఫర చేస్తే రూ.15 మాత్రమే అధికంగా తీసుకోవాలి. ప్రభుత్వం ప్రతి సిలిండర్‌కు ఖరీదులోనే డెలివరి చార్జీలు, ఏజెన్సీ కమీషన్, లబ్దిదారునికి అందించే సబ్సీడీ అన్ని కలిపి ప్రతి నెల ఖరీదు ను నిర్ణయిస్తుంది. కాని ఏజెన్సీ నిర్వహకులు పేద ప్రజల దగ్గర అధిక వస్తువులకు పాల్పడుతున్నారు.

డెలివరి దందాను అరికట్టాలి : అర్షం రాంకీ, కేవీపీఎస్ మండల కార్యదర్శి



మండలంలోని గ్యాస్ సిలిండర్ ఏజెన్సీల నిర్వాహకులు గ్యాస్ సిలిండర్ డెలివరీ పై అదనంగా వసూలు చేస్తున్నా దందాను వెంటనే అరికట్టాలని కెవిపిఎస్ మండల కార్యదర్శి హర్షం రామ్‌కి డిమాండ్ చేశారు. పేద ప్రజలకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సిలిండర్ పై సబ్సిడీని ఇవ్వకపోగా ఏజెన్సీ వారు అదనంగా రుపాయాలు వసూలు చేయడం హేయమైన చర్య అన్నారు. వెంటనే హనుమకొండ జిల్లా సివిల్ సప్లై అధికారులు స్పందించి గ్యాస్ సిలిండర్ డెలివరీ దందాను అరికట్టాలని ఆయన కోరారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లు పట్టభద్రులకు ద్రోహం చేసే పార్టీలు

వికలాంగుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ
బిజెపి, బీఆర్ఎస్‌లు పట్టభద్రులకు ద్రోహం చేసే పార్టీలని రాష్ట్ర వికలాంగుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తీనేని వీరయ్య అన్నారు. హనుమ కొండలోని దివ్యాంగ బాలుర హోమ్‌నందు బొట్ల సురేష్ మాదిగ అధ్యక్షతన శుక్రవారం జరిగిన దివ్యాంగ పట్టభద్రుల ప్రత్యేక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ పట్టభద్రుల ఆత్మబంధువు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్ల న్నకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాదాపు 1000 మందికిపైగా దివ్యాంగ పట్టభద్రులు తీన్మార్ మల్లన్నకి మద్దతు తెలపాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ నిరుద్యోగుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, బీజేపీని నిలువరించక పోతే రిజ ర్వేషన్లకి ప్రమాదం ఉందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగాలను మా ర్కెట్లో కూరగా యల మాదిరిగా అమ్మిందని, అలాంటి బీఆర్ ఎస్‌కు పట్టభద్రులను ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు.
ఈ కార్యక్రమంలో వీరన్న నాయక్ అంగోత్ దేవాసోత్, శంకర్‌నాయక్, ఎండి అజీమ్, దూడల శ్రీనివాస్, గాడిపల్లి ప్రశాంత్, పల్లకొండ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

28న జీఎంపీఎస్ జిల్లాసదస్సు జయప్రదం చేయండి : కాడబోయిన లింగయ్య



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ
గొల్ల కురుమ లందరికీ రెండో విడత గొర్ల పంపిణీలో డీడీలు కట్టిన అందరికీ గొర్ల పంపిణీ నగదు ద్వారా అమలు చేయాలని కోరుతూ మే 28న నిర్వహించనున్న గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం కార్యదర్శి కాడబోయిన లింగయ్య పిలుపునిచ్చారు. హనుమకొండ రాంనగర్‌లోని కార్యాలయంలో నుండి ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడాతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం గొల్ల, కురుమల అందరికీ గొర్ల పంపిణీ చేసి కోటీశ్వరులు చేస్తామని చెప్పి గొల్ల కురుమల అందరితో డీడీలను కట్టించుకొని రెండేళ్లు గడిచినా కోటీశ్వరుని చేయకుండా అప్పుల పాలు చేసిందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో గొల్ల, కురుమలకు రూ.2 లక్షలు గొర్ల పంపిణీకి బదులు నగదు బదిలీ చేస్తామని చెప్పితే గొల్ల కురుమలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి గెలిపించారని అధికారంలోకి వచ్చి ఐదునెలలు దాటుతున్నా గొర్ల పంపిణీ గురించి కాంగ్రెస్ ప్రభుత్వం మాట్లాడకపోవడం దారుణమన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టినట్టు గొర్ల పంపిణీ నగదు బదిలీ ద్వారా అమలు చేయాలని జిల్లా సదస్సు ద్వారా ప్రభుత్వం దష్టికి తీసుకుపోయి గొర్ల పంపిణీ అమలు చేసుకునే విధంగా భవిష్యత్తు నిర్ణయాలు తీసుకోని ప్రభుత్వంపై ఒత్తిడి చేసి అమలు చేయించుకొనుటకు మే 28న జరిగే సదస్సు హనుమకొండ జెడి కార్యాలయం దగ్గర ఎంజీఎం సెంటర్లో జరుగుతుందని అన్నారు. ఈసదస్సుకు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కిల్లె గోపాల్, ఉడుత రవీందర్ తోపాటు ప్రొఫెసర్లు .రాష్ట్ర నాయకత్వం హాజరవుతున్నారని గొల్ల కురుమలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదంచేయాలని లింగయ్య పిలుపునిచ్చారు.

సామర్థ్యం ఉన్నవారినే వీసీలుగా నియమించాలి

ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా
రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించే సామర్థ్యం ఉన్న వారిని వీసీలుగా నియమించాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు సీఎం రేవంత్ రెడ్డి కీ లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. గతంలో రెండుపర్యాయాలు బీఆర్ఎస్ ప్రభుత్వం తమ అనుయా యులను, విధేయులను విశ్వవిద్యాలయాలకు వీసీలుగా నియమించడం వలన విశ్వవిద్యాలయాల్లో అనేక అవాంఛనీయ సంఘటనలు జరిగాయని కొందరు వీసీల వ్యవహారశైలి వలన అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చిన నేపథ్యంలో విశ్వవిద్యాలయాలకు వీసీలను ఎంపిక చేసే క్రమంలో అనుభవానికి సమర్థతకు అర్హతకు ప్రాధాన్యత ఇచ్చి విశ్వవిద్యాలయాలలో విద్యార్థుల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే సామర్థ్యం ఉన్న వారిని వీసీలుగా ఎంపిక చేయాలని ప్రజావేదిక మీకు విజ్ఞప్తి చేస్తుందన్నారు. వీసీల నియామకం పారదర్శకంగా రాజకీయాలు, పైరవీలకతీతంగా ఎంపిక చేయాలన్నారు.

బురదమయంగా ఆత్మకూర్ బస్టాండ్



నవతెలంగాణ-ఆత్మకూరు
మండల కేంద్రంలోని నూతన ఆర్టిసి బస్టాండ్ ఆవరణలో గురువారం కురిసిన వర్షపు నీటితో బురదమాయమైంది. హనుమకొండ నుండి ములుగు ఏటురునాగారం, మంగపేట వైపు నిత్యం ఆర్టీసీ బస్సులు నడుస్తుంటాయి. ఆత్మకూరు నూతన బస్టాండ్ లోకి బస్సులు వచ్చి ప్రయాణికులను తీసుకెళ్తుంటాయి. మంగళ, బుధవారాల్లో కురిసిన చిన్నపాటి వర్షానికి బస్టాండ్ ఆవరణ బురదమయమైంది. దింతో ప్రయాణికులు ఇబ్బందుల పడుతున్నారు. ఇప్పుడు ఇలా ఉంటే రానున్న వర్షాకాలంలో భారీ వర్షాలకు ఆత్మకూరు నూతన బస్టాండ్ ఆవరణఎలా ఉంటుందోనని ప్రయాణికులు బెంబెలెత్తుతున్నారు. ఆర్టీసీ అధికారులు ఆత్మకూరు బస్టాండ్ ఆవరణలో నీటి నిల్వాలు ఉండకుండా తగిన చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పంచాయతీ కార్యదర్శిపై డీపీవోకు ఫిర్యాదు

నవతెలంగాణ-నడికూడ
ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా సొంత నిర్ణయాలు తీసుకుంటూ మండలంలోని చర్లపల్లిలో అదనంగా పారిశుధ్య కార్మికుడిని విధుల్లోకి తీసుకున్న పంచాయతీ కార్యదర్శిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి డీపీవోకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో 3310 మంది జనాభాకు అనుగుణంగా గతంలో ఏడుగురు పారిశుధ్య కార్మికులు విధులు నిర్వర్తిస్తుండగా జనాభా పరిమితికి మించి మరో పారిశుధ్య కార్మికుడిని నియమించారని ఈనెల 20న డీపీవోకు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదని అక్రమాలను ప్రోత్సహిస్తున్న ఎంపీవోపై చర్యలు తీసుకోవాలన్నారు.

సమస్యలపై పోరాడే వ్యక్తి తీన్మార్ మల్లన్న



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా
నిరుద్యోగుల కోసం విద్యార్థుల సమస్యలపై పోరాటం చేసే వ్యక్తి తీన్మార్ మల్లన్న శుక్రవారం11వ డివిజన్ లోని వరంగల్ రీజినల్ లైబ్రరీలో ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు కోసం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అల్వాల కార్తీక్ మాట్లాడు తూ విద్యార్థి నిరుద్యోగుల ఉద్యమకారులందరు ఈసారి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి చట్టసభలకు పంపాలని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాన్నారపు సంగీత్, కార్పొరేటర్ దేవరకొండ లక్ష్మి, సురేందర్, భీమ వినయ్‌కుమార్, గోవిందు శ్వేత, మమ్మద్ సమద్ భాయ్, గన్నారపు కమల్ కుమార్, గద్దల శివప్రసాద్, గోల్కొండ సాంబయ్య, ఇసంపెల్లి క్రాంతి, రమేష్, పవన్, మహేష్, అభినయ్, సతీష్, డివిజన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సభ

- **సమస్యలపై చర్చ లేకుండానే ముగిసిన సమావేశం**



నవతెలంగాణ-దామెర
ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కరించే మండల సర్వ సభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. శుక్రవారం ఎంపీపీ కాగితాల శంకర్ అధ్యక్షతన నిర్వహించిన మండల సభ సమావేశంలో సర్పంచ్‌లు లేకపోవడంతో స్పెషల్ ఆఫీసర్లతో కొనసాగింది. మొదటిగా వ్యవసాయ శాఖ, పశు వైద్యశాఖ, విద్యుత్ శాఖల అధికారులు వారి నివేదికలను తెలిపారు. ఎంపీటీసీలు గండు రామకృష్ణ, పొలం కృపాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ దామెర మండలాన్ని చల్లా ధర్మారెడ్డి ఏర్పాటు చేశారని చిన్న మండలమైనా ఎంతో అభివృద్ధి చెందుతున్నదని అన్నారు. అధికారుల సమన్వయం సహకారంతో ముందుకు పోతున్నామని తెలిపారు. జీపిలు లేని చోట జీపి లకు కొత్తగా మంజూరు వచ్చాయని తెలిపారు.
ఎంపీపీ కాగితాల శంకర్ మాట్లాడుతూ తక్కువ కాలంలోనే ప్రజలు ప్రభుత్వ అధికారులతో కలిసి అభివృద్ధి చేసుకుంటున్నామని గత ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కృషితో మండలంలో సిసిరోడ్లు, ప్రభుత్వ పక్క భవనాలను నిర్మించుకొని ముందంజలో ఉన్నామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో పని చేసినట్లయితే అభివృద్ధి చెందడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుమ్మడి కల్పన, వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, కోగీలవాయి ఎంపీటీసీ మౌనికకిరణ్, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

పల్లీ బఠాణికి బిట్స్ పీలానికి మధ్య పోటీ

- **మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయభాస్కర్**




నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా
వరంగల్, ఖమ్మం, నల్గొండ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కోసం ప్రచారంలో భాగంగా శుక్రవారం, హనుమకొండ బాలసముద్రంలోని గ్రీన్‌స్క్వేర్ అపార్ట్‌మెంట్‌లో జరిగిన 30వ డివిజన్ అపార్ట్మెంట్ గ్రాడ్యుయేట్ ఓటర్స్ మీటింగ్ జిల్లా అపార్ట్మెంట్ అధ్యక్షులు రెంటాల కేశవరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్, క మాజీ ఎమ్మెల్సి నారదాసు లక్ష్మణ్ కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో మాజీఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎలక్షన్స్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. అపార్ట్మెంట్ లో ఉన్న మేధావులు ఆలోచించాలి బిట్స్ పీలానికి పల్లిబఠాణి కి మధ్య పోటీనడుస్తుంది మేధావికి బ్లాక్ మెలర్ కి మధ్య పోటి అని ఎవరికీ ఓటు వేయాలో మేధావులు అయిన మీరు ఆలోచించి నిర్ణయం చేసుకోవాలని కోరారు. యువకుడు, విద్యావేత్తను పెద్దల సభకు పంపాలిసిన బాధ్యత మీమీద ఉందని ఈ రాష్ట్రంలో యువత కు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసే విద్యావేత్త అమెరికా లో ఉద్యోగం వదులుకొని పెదప్రజలకు సేవచేయ్యాలనే ఉద్దేశ్యం తో ఇక్కడి వచ్చి సేవచేస్తున్న ఏనుగుల రాకేష్ రెడ్డి గెలిపంచాలని కోరారు.
ఈ కార్యక్రమం లోస్థానిక అపార్ట్మెంట్ ప్రధాన కార్యదరి వాసికర్ల సత్యానారాయణ, జిల్లా అపార్ట్మెంట్ సలహాదారులు మామిండ్ల రఘుపతి రెడ్డి , గుర్రాల ప్రభాకర్ రెడ్డి ,30 డివిజన్ అధ్యక్షులు పొడిశెట్టి అనిల్, జిల్లా అపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి నడుముల విజయకుమార్, ఉపాధ్యక్షులు కపాకర్, సారంగపాని , ఆర్గనైసింగ్ సెక్రటరీ అంజనీ దేవి , ఫైనాన్స్ సెక్రటరీ స్వరూప, జాయింట్ సెక్రటరీ కొమరవెల్లి శ్రీనివాస్, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రెడ్డి,, సౌరం రఘు,వాసుదేవ రెడ్డి , సుధాకర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, మాధవి, రవీందర్ రావు, అపార్ట్మెంట్ లోని మేధావులు గ్రాడ్యుయేట్ పాల్గొన్నారు.
దామెర : మండలంలోని దామెర, లాదెళ్ల, ఊరుగొండ మొదలైన గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారము బిఆర్ఎస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కారు గుర్తుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ జన్ను సాంబయ్య, మాజీ ఉపసర్పంచ్ జన్ను విద్యాసాగర్, యూత్ ఉపాధ్యక్షుడు జన్ను రమేష్ పాల్గొన్నారు.

గజవాహన రథంపై ఊరేగిన మత్స్య గిరీశుడు

నవతెలంగాణ-శాయంపేట
శాయంపేట గ్రామంలోని శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయంలో జరుగుతున్న తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం మచ్చర్లయ్య గుట్ట వద్ద నుండి స్వామి వారి ఉత్సవ విగ్రహాలను గజవాహన రథంపై ఊరేగించారు. గురువారం రాత్రి స్వామివారిని మచ్చర్లయ్య గుట్ట వద్ద ఆలయంలోకి తీసుకెళ్లి ఆలయ అర్చకులు ఆరుట్ల కిష్టమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రత్యేక దర్శనం గావించి ప్రసాదాలను పంచిపెట్టారు. గ్రామపంచాయతీ ద్వారా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. శుక్రవారం సాయంత్రం గజావాహన రథంపై స్వామివారిని ప్రతిష్టించి గ్రామపురవీధుల గుండా ఊరేగించగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి, మాజీ సర్పంచ్ కందగట్ల రవి, గ్రామ పెద్దలు జిన్నా ప్రతాప్ సేనా రెడ్డి, కపాకర్ రెడ్డి, యూత్ నాయకులు సాదు నాగరాజు, గోపి, భక్తులు పాల్గొన్నారు.

ఏఆర్.అశోక్‌బాబును సస్పెండ్ చేయాలి

కేయూ రిజిస్ట్రార్‌కు అకుట్ ప్రతినిధులు వినతి



నవతెలంగాణ-హసన్‌పర్తి
కేయూలో ఉగ్యోగం చేసుకుంటూ కేయూ భూమిని కబ్జా చేసినట్లు ఆరోపణలు ఎదుర్కుంటున్న ఏఆర్. అశోక్‌బాబును విధుల నుండి తొలగించాలని అకుట్ డిమాండ్ చేసింది. ఈ మేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డిని పార్ట్ టైం టీచర్స్, ఎన్జీవో సంఘ బాధ్యులతో కలిసి శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ డిజిటల్ సర్వే కాక ముందే కేయూలోని 229సర్వే నెంబర్‌లో భూకబ్జాకు పాల్పడి అదే కేయూలో కీలకమైన విభాగంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించడం ఎలా సాధ్యం అని ప్రశ్నించారు. అవినీతికి ఆజ్యం పోస్తూ వర్సిటీ పరువు ప్రతిష్టలు దిగజార్చే విధంగా మాజీ వీసీ తో కలిసి పరిపాలనను భ్రష్టు పట్టించారని ఆరోపించారు. తల్లి లాంటి కేయూ భూమిని కబ్జా చేసాడని కలెక్టర్ రిపోర్టు ఆధారంగా కేయూ పాలక మండలి అశోక్‌బాబును ల్యాండ్ కమిటీ నుండి తిలగించిందన్నారు. ల్యాండ్ కమిటీ నుండి తొలగించబడిన అశోక్‌బాబు వెంటనే తన పదవీ నుండి స్వతహాగా తొలగిపోయి తన నిజాయితీని చాటుకోవలసి వుంటే బాగుండేదన్నారు.
అలా కాదని కీలకమైన విభాగాల్లో పనిచేస్తూ తన రక్షణ కొరకు అధికారుల వంతు పాడుతూ కాలం గడిపారని అన్నారు. వెంటనే అశోక్‌బాబును సస్పెండ్ చేసి టీచింగ్, నాన్ టీచింగ్ విభాగాలకు కొత్త ఏఆర్‌ను నియమించాలని అకుట్ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సందర్భంగా కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించిన వారిలో ఆకుట్ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఇస్తారి, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ జి.బ్రహ్మేశ్వరి, ఈసీ మెంబర్లు డాక్టర్ రమేష్, డాక్టర్ ఎస్.సుదర్శన్‌లు, ఎన్జీవో సంఘం బాధ్యులు వల్లాల తిరుపతి తదితరులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జనగామ
శనివారం మే 25, 2024 www.navatelangana.com

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-జనగామ



జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్లీనరీ సమావేశంలో ఆ సంఘం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నూతన కమిటీ జిల్లా అధ్యక్షులుగా గంగాపురం మహేందర్, జిల్లా ప్రధానకార్యదర్శిగా సింగారపు రమేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడుతామన్నారు. సమస్యల పరిష్కారానికై సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

నేడు ప్రారంభమైన అడ్వాన్స్ సప్లిమెంటరీ ఇంటర్మీడియట్ పరీక్షలకు ఉదయం జనరల్ విభాగంలో 492 మంది హాజరు కావలసి ఉండగా 28 మంది గైర్హాజరై 464 మంది విద్యార్థులు శుక్రవారం పరీక్ష రాసినట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఒకేషనల్ విభాగంలో 280 మందిహాజరు కావలసి ఉండగా 23 గైర్హాజరు కాగా 257 పరీక్షలకు హాజరైనట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం జనరల్ విభాగంలో 264 మంది హాజరు కావలసి ఉండగా13 మంది విద్యార్థులు గైర్హాజరై 251 మంది విద్యార్థులు పరీక్ష రాసారని, ఒకేషనల్ విభాగంలో 77 విద్యార్థులకు ఒకరు గైరాజరు బాగా 76 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు డిఐఇఓ తెలిపారు.



విత్తనాల కొనుగోలులో... జాగ్రత్తలు పాటించాలి

- జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

విత్తనాల కొనుగోలులో రైతులు జాగ్రత్తలు పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ సూచించారు. చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో రైతులకి వానాకాలం వ్యవసాయ సాగుకు సంబదించి పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. రైతులు విడిగా ఉన్న విత్తనాలను కొనుగోలు చేయకూడదని అన్నారు. విత్తనాలను లైసెన్సు ఉన్న డీలర్ దుకాణాలలో మాత్రమే కొనుగోలు చేయాలని తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసే ముందు విత్తన సంచికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఏ కంపెనీ, రకం, గడువు తేదీ, లాట్ నెంబర్ పరిశీలించి కొనుగోలు చేయాలని సూచించారు. ఖాళీ విత్తన సంచులను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాపురం వ్యవసాయ విస్తరణ అధికారి బూర్ల నర్సింహులు, చిన్న పెండ్యాల వ్యవసాయ విస్తరణ అధికారి గుగులోతు వినయ్ కుమార్, చిల్పూర్ వ్యవసాయ విస్తరణ అధికారి భూక్య రేవంత్, లింగం పల్లి వ్యవసాయ విస్తరణ అధికారిణి మాచర్ల ప్రవళిక, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా అశోక్ కుమార్‌ను గెలిపించండి

నవతెలంగాణ-జనగామ

వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుడు, బహుజన నాయకుడు పాలకూరి అశోక్ కుమార్‌కు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీఎస్పీ స్టేట్ ఈసీ మెంబర్ నీర్మాల రత్నం, జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ కోరారు. జనగాం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ పూలే అధ్యయన వేదికలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ నిరుద్యోగ యువత కోసం అహర్నిశలు పోరాటాలు చేసిన, జైలు జీవితం గడిపిన అశోక్ కుమార్‌కి బహుజన్ సమాజ్ పార్టీ మద్దతు తెలపడం శుభసూచకం అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా కన్వీనర్ భైరపాక రమాదేవి, జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ జెరిపోతుల మల్లయ్య, జనగామ నియోజకవర్గ అధ్యక్షులు చిలుముల అర్జున్, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అధ్యక్షులు జలగం ప్రవీణ్, వరంగల్ తూర్పు నియోజకవర్గ అధ్యక్షులు జన్ను అనిల్, నాయకులు గువ్వల బిక్షపతి, బహుజన్ స్టూడెంట్ అఫ్ ఇండియా జిల్లాఅధ్యక్షులు గడ్డం పవన్, మహేందర్, అజయ్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు 300 రూపాయల పనులు కేటాయించాలి

- డీఆర్‌డీవో పీడీ మొగులప్ప

నవతెలంగాణ-బచ్చన్నపేట

ప్రతి గ్రామపంచాయతీ నుండి ప్రతి రోజు 200 మంది ఉపాధి హామీ పనిచేసే విధంగా చూడాలని అలాగే వారికి 300 రూపాయలు వచ్చే విధంగా పని చేయించాలని డిఆర్‌డిఓ పిడి మొగులప్ప అన్నారు. శుక్రవారం మండల అభివృద్ధి కార్యాలయంలో ప్రత్యేక సమావేశంలో అయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు 210 దినాలు కల్పించే విధంగా కృషి చేయాలని అన్నారు. అలాగే ప్రతి కార్యదర్శి అంగన్వాడి కేంద్రాలను సందర్శించాలని కేంద్రాల్లో గర్భిణీలకు పిల్లలకు పౌష్టికాహారం అందించే క్రమాన్ని పరిశీలించాలని ఆయన కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోర రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య

నవతెలంగాణ-జనగామ

శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల్లో భాగంగా భూమిలేని వ్యవసాయ కార్మికులకు, కౌలు రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం జనగామ పట్టణ కేంద్రంలోని సంఘం జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లాఉపాధ్యక్షులు పోత్కనూరి ఉపేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా ప్లీనరీ సమావేశానికి ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య పాల్గొని మాట్లాడారు. గత ఎన్నికల్లో గ్రామీణ ప్రాంత భూమిలేని వ్యవసాయ కార్మికులకు, కౌలు రైతులకు రూ.12000, మహిళలకు రూ.2500, ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్న ఆరు గ్యారెంటీల హామీలలో ఉన్న ముఖ్యమైన వాటిని అమలు చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మాట్లాడకపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు, పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల బకాయిల విడుదలకు తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటంగా గ్రామీణప్రాంత పేదలకు ప్రకటించిన హామీల గురించి నేటి వరకు మాట్లాడకపోవడం ప్రభుత్వ దాటవేత చర్యలకు నిదర్శనం అన్నారు. గ్రామపంచాయతీ యూనిట్‌గా కౌలు రైతులను, భూమిలేని వ్యవసాయ కార్మికులను, ఇండ్ల స్థలాలు లేని పేదలను గుర్తించటానికి చర్యలు చేపట్టాలని కోరారు. స్థలాలు ఉన్నవారికి ఐదు లక్షలు ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి ఇస్తామన్న వాగ్దానం అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న పేదలకు ఆ భూములపై హక్కు పట్టాలిచ్చి ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 1,20,000 మంది వ్యవసాయ కూలీలు గ్రామీణ ఉపాధి కూలీలుగా పనిచేస్తున్నారని నాలుగు వారాల పైన కూలీలు చేసిన పనికి వేతనాలు చెల్లించలేదని తక్షణమే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పనిచేసే దగ్గర కనీస సౌకర్యాలు లేవని అన్నారు. ఎస్సీ, ఎస్టీల బీడు భూముల అభివృద్ధికి చిన్న సన్నకారు రైతుల భూముల అభివృద్ధికి గ్రామీణ ఉపాధి పనులు పెట్టాలని డిమాండ్ చేశారు. చౌడు భూములకు చెరువుల వండ్రు మట్టిని ఫ్రీగా తోలాలని, చేసిన పనికి వారంవారం వేతనాలు చెల్లించాలని, పని చూపని దగ్గర నిరుద్యోగ భృతి చెల్లించాలన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని అన్నారు. క్యూబిక్ మీటర్ల కొలతల పేరుతో చట్ట ప్రకారం 300 రూపాయలు వేతనం పడకుండా చేస్తున్నారని పని ప్రదేశంలో ఉదయం సాయంత్రం ఫోటోలు తీసే పేరుతో కూలీలను తీవ్రంగా వేధిస్తున్నారని తక్షణమే ఈ చర్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కూలీలందరికి పారా, పలుకు, తట్ట, గొడ్డలి, కొడవలి వంటి పనిముట్లు ఇవ్వాలని కిలోమీటర్లు దాటిన పనికి లోకల్ ఆటో చార్జీ ఇవ్వాలని చట్టంలో ఉన్న అధికారులు అమలు చేయకపోవడం వలన కూలీలు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. ఎండలు తీవ్రతను దృష్టిలో పెట్టుకొని తాగడానికి మంచినీరు, నీడకు టెంటు, మెడికల్ కిట్టు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సుధాకర్, రమేష్, సోమసత్యం, ఎల్లయ్య, మమత, కిష్టయ్య, బాబు, నారాయణ, శంకరయ్య, రాములు, మల్లేష్, రవి, యాకన్న, కొమురయ్య, పూలమ్మ, నర్సమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి

- కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

నవతెలంగాణ-జనగామ



మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శుక్రవారం జనగామ మండలం పెంబర్తి గ్రామంలోని మహిళా మండల భవనంలో స్కూల్ యూనిఫామ్ దుస్తుల మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ సందర్శించారు. పెంబర్తి గ్రామ మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలు కుడుతున్న విద్యార్థుల యూనిఫామ్ దుస్తులను కలెక్టర్ పరిశీలించారు. 3117 స్కూల్ యూనిఫామ్ దుస్తులు కుట్టించి ఇవ్వడానికి సిద్దంకి, పెద్దపహాడ్, చౌడారం, పెంబర్తి కేంద్రాలలో ఇవ్వడం జరిగిందని, ఇప్పటి వరకు 800 యూనిఫామ్ దుస్తులు కుట్టడం జరిగిందని, జూన్ 5లోపు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని డిఆర్‌డీవో తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, అందుకొరకే యూనిఫామ్ దుస్తులు కుట్టే బాధ్యతను మహిళలకే అప్పగించినట్లు తెలిపారు. మహిళలు సాధికారిత దిశగా కొనసాగడం అభినందించదగిన విషయమని ఇకముందు కూడా మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మొగులప్ప, ఎంపీడీవో సంపత్, ఏపిఎం కవిత, సీసీలు శ్రీనివాస్, శంకర్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అరుణ దంపతుల పెళ్లిరోజు వేడుకలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

డిసిసి అధ్యక్షులు కొమ్మూరు ప్రతాప్ రెడ్డి అరుణ పెళ్లిరోజు సందర్భంగా మండల కేంద్రంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి, ఎంపీటీసీ పుష్ప బాలకిషన్ గౌడ్, ఎంపీటీసీ అల్వాల రాధా ఎల్లయ్య మాజీ ఎంపీపీ వేముల బాలరాజ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారం రెడ్డి, ఈదులకంటి వెంకట్ రెడ్డి, గుర్రం బాలరాజు, దిడ్డిగ రమేష్, పెద్ద చిట్టి మోహన్ రెడ్డి, పాతూరి రామ్మోహన్ రెడ్డి, దేవరకొండ రమేష్, పులిగిల్ల కనకయ్య, పందిపెల్లి ఎల్లారెడ్డి, కొత్తపెల్లి కిరణ్, దాచేపల్లి రాజయ్య, ఎండి ఆసం, కంటెం కర్ణాకర్, పోచంపల్లి శ్రీనివాస్, బుర్ర బాలమని, పెనుమెల్లి వెంకటేష్, కూరెళ్ళ వెంకటరెడ్డి, గంధమల్ల జంపయ్య, మహమ్మద్ యూసుఫ్, సూత్రామే రామకృష్ణ, నీలం మల్లేశం పురాణం శ్రీనివాస్, గుంటిపల్లి హరిరాములు, గోలి బుచ్చిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు రాకేష్ రెడ్డికి మద్దతు ఇవ్వాలి

- మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, రవిశంకర్



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక స్థానానికి జరుగుతున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మద్దతు ఇచ్చి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, సుంకే రవి శంకర్ అన్నారు. శుక్రవారం చిల్పూర్ మండలం మల్కాపూర్‌లో జిల్లా యూత్ నాయకులు కేశిరెడ్డి రాకేష్ రెడ్డి, చిల్పూర్ మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ ఉద్దేమారి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ అమలు కాని మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి, ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యానికి తోడు రైతుబంధు, రైతుబీమా అమలులో చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదన్నారు. కారు గుర్తుపై గెలిచిన కడియం శ్రీహరి అధికార దాహంతో కాంగ్రెస్‌లో చేరినందున కడియంకు రాజకీయ సమాధి కట్టాలని అన్నారు. ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటే ప్రశ్నించేవారు ఉండాలని అన్నారు. ఈ నెల 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఏనుగుల రాకేష్ రెడ్డి గుర్తుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎడవెల్లి క్రిష్టారెడ్డి, మాజీ మండలాధ్యక్షులు కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, జిల్లా యూత్ నాయకులు కేశిరెడ్డి రాకేష్ రెడ్డి, మాధవ రెడ్డి, రవి, రంగు హరీష్, రమేష్ నాయక్, నారగోని శ్రీనివాస్, మహేందర్, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రాకేష్ రెడ్డిని గెలిపించాలి : అన్నెపు ఐలయ్య

ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు అన్నెపు ఐలయ్య పట్టబద్రులకు విజ్ఞప్తిచేశారు. శుక్రవారం మండలంలోని చాగల్లులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా రాకేష్ రెడ్డికి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు.



తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-కొడకండ్ల

ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు రవీందర్ అన్నారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ పట్టభద్రులను తీన్మార్ మల్లన్న రెండవ గుర్తుపై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రాకేష్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రంలోని నరసింగాపురం గ్రామంలో మాజీ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేశగాని సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టభద్రులను ఇంటింటా తిరుగుతూ ఓటు అడిగారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమలుకు సాధ్యపడని హామీలతో పబ్బం

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

అమలుకు సాధ్యపడని హామీలతో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు పబ్బంగడుపుతున్నారని అదిలాబాద్ ఎమ్మెల్యే, బీజేపి నేత పాయల్ శంకర్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమలకు సాధ్యం కానీ హామీలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. బీఆర్ఎస్‌ని గద్దెదించాం కానీ, 6నెలలలోనే కాంగ్రెస్ రాక్షస పాలన తెచ్చామని ప్రజలు తలలు పట్టుకుంటున్నారని అన్నారు. పదేండ్ల పాలనలో దొరికింది దోచుకున్న బీఆర్ఎస్ ఒకవైపు, అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ మరోవైపు ప్రశ్నించే గొంతుక ప్రేమేందర్ రెడ్డి అని అన్నారు.

గ్రామ పంచాయతీలను నడిపేదెట్లా..?

- నిధులు లేక గ్రామపంచాయతీలో పేరుకపోతున్న సమస్యలు
- ఆందోళనలో పంచాయతీల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు

నవతెలంగాణ-దంతాలపల్లి

గ్రామపంచాయతీలో నిధుల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. చిన్న గ్రామ పంచాయతీల ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉంది. చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలించేందుకు ట్రాక్టర్లలో డీజిల్ పోయడానికి కూడా డబ్బులు లేని పరిస్థితి. పంచాయతీ భవనాల కరెంట్ బిల్లులు కట్టడానికి కూడా నిధులు లేవని పంచాయతీల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్లుగా రాష్ట్ర ఆర్థిక సంఘం (ఎస్ఎఫ్‌సి) నిధులను సక్రమంగా పంపిణీ చేయకపోవడంతో గ్రామపంచాయతీలో తీవ్ర ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 12,814 గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం (ఎస్ఎఫ్‌సి) కింద ప్రతి నెల రూ.230 కోట్లకు పైగా నిధులు విడుదల చేయాల్సి ఉంటుంది. 2022 ఆగస్టు వరకు పంచాయతీల ఖాతాలలో నిధులు జమ చేసిన రాష్ట్ర సర్కార్ ఆ తర్వాత పెండింగ్ పెడుతూ వస్తుంది. దీంతో మొత్తంగా గ్రామ పంచాయతీలకు ఎస్ఎఫ్‌సి నిధులు రూ.4,600 రావాల్సి ఉన్నట్లు అధికారులు వివరిస్తున్నారు. జనాభా ప్రతిపాదికన పంచాయతీలకు రావాల్సిన నిధులు రాకపోవడం ఇతర ఆదాయ వనరులు లేకపోవడంతో గ్రామాలలో కనీస సమస్యలను కూడా పరిష్కరించే పరిస్థితి లేకపోయిందని సంబంధిత అధికారులు అంటున్నారు.

పాలకవర్గాల ఎన్నిక తరువాతే నిధులు...

గ్రామ పంచాయతీలకు సక్రమంగా నిధులు విడుదల చేయకపోయినా పాలకవర్గాలు ఉన్నప్పుడు సర్పంచులు ఏదో ఒక విధంగా డబ్బులు సర్దుబాటు చేసి పనులు ఆగకుండా చూసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. సర్పంచుల పదవి కాలం పూర్తి కావడంతో ఈ ఏడాది ఫిబ్రవరి 2 నుండి పంచాయతీల్లో ప్రత్యేక పాలన



ప్రారంభమైంది. కొన్నిచోట్ల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పనులు నిలిచిపోకుండా ఉండేందుకు డబ్బులు సర్దుబాటు చేసినప్పటికీ నెలల తరబడి పంచాయతీలను ఎలా నిర్వహించాలన్న దానిపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు కూడా ప్రత్యేక అధికారుల పాలనలో రావని, మళ్లీ పంచాయతీల పాలకవర్గాలను ఎన్నుకున్న తర్వాతే కేంద్రం నిధులు వస్తాయని పంచాయతీరాజ్ శాఖకు చెందిన అధికారులు అంటున్నారని పలువురు తెలిపారు.

గతంలో ఎస్ఎఫ్‌సి నిధులు రాకున్నా కేంద్రం ఇచ్చే నిధుల ద్వారా పాలకవర్గాలు గ్రామపంచాయతీలను నెట్టుకొచ్చాయి. రాష్ట్ర, కేంద్ర ఫైనాన్స్ నుంచి వచ్చే గ్రాంట్ల పైనే ఆధారపడవలసి ఉంటుండి. గ్రామంలో ఒక్కో వ్యక్తికి రూ.162 చొప్పున సెంట్రల్, స్టేట్ ఫైనాన్స్ నిధులు కేటాయిస్తాయి. అయా గ్రామాల్లోని జనాభా లెక్కన గ్రాంటును విడుదల చేస్తుంటారు. స్టేట్ ఫైనాన్స్ నుంచి వచ్చే నిధులను ప్రభుత్వం నిలిపివేయడంతో గ్రామపంచాయతీలో పనులు చేయించడం కార్యదర్శులకు ఇబ్బందిగా మారిందని అంటున్నారు. కేంద్రం నుంచి వచ్చే గ్రాంటు మూడు నెలలకు ఒకసారి వస్తుండడంతో గ్రామ పంచాయతీకి చెందిన కరెంటు బిల్లు, గుదిబండలా తయారవుతుంది.సంబంధిత గ్రాంట్ కరెంటు బిల్లుకే పోతుందని కార్యదర్శులు చేసేదిలేక ఇతర ఖర్చులను అప్పులు చేసి ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి దాపురిస్తుందని అంటున్నారు. సిబ్బంది విషయానికి వస్తే సకాలంలో వారికి వేతనాలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అసలు చాలీ, చాలని వేతనాలతో గ్రామానికి సేవలు చేస్తున్న సిబ్బందికి నెల నెల జీతాలు చెల్లించకపోవడం సరైనది కాదని, ఇప్పటికైనా గ్రామపంచాయతీలను గుర్తించి కొన్ని నెలలుగా విడుదల కాని గ్రాంటును ప్రభుత్వం విడుదల చేసి పంచాయతీల నిర్వహణలో కార్యదర్శుల ఇబ్బందులను తొలగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. లేనియెడల ఇబ్బందులు తప్పవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేయాలి



దంతాలపల్లి మండలంలో ఉన్న 17 గ్రామపంచాయితీల్లో 84 మంది సిబ్బంది పని చేస్తున్నారని, వీటిలో కొంత మందికి సర్దుబాటు చేస్తుండగా 42 మందికి పూర్తిగా 9 నెలల నుండి జీతాలు అందని పరిస్థితి నెలకొందని, దీని ప్రకారం ఇప్పటి వరకు సుమారుగా 4 లక్షల వేతనాలు బకాయి ఉంది. చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి కుటుంబ పోషణ ఇబ్బందికరంగా మారుతుందని, తప్పని సరిపరిస్థితుల్లో డీజీల్, కరెంట్ బిల్లు ఇతరత్రా ఖర్చుల కోసం తాము సొంతంగా డబ్బులు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొందని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి త్వరగా బడ్జెట్‌ను విడుదల చేస్తే గ్రామపంచాయతీ నిర్వహణ, సాఫీగా జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి సుజన తెలిపారు.

– సుజన, కుమ్మరికుంట్ల గ్రామపంచాయతీ కార్యదర్శి

పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోవాలి

- తహసీల్దార్ శ్రీనివాసరావు



నవతెలంగాణ-దంతాలపల్లి

27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆయన **'నవతెలంగాణ'**తో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 908 పురుషులు, 444 మహిళలు మొత్తం 1352 పట్టబద్రుల ఓట్లు ఉన్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ పోలింగ్‌కు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. పోలింగ్ కేంద్రం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ఉంటుందని తెలిపారు. ఇప్పటికే మండలంలోని ఆయా ప్రాంతాల్లో ఉన్న అంగన్వాడీ టీచర్లు (బిఎల్‌వోలు) ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

గ్యాస్ లీకై తప్పిన పెనుప్రమాదం

నవతెలంగాణ-పెద్దవంగర



మండలంలోని చిన్నవంగర గ్రామంలో గ్యాస్ లీకై పెను ప్రమాదం తప్పింది. గ్రామానికి చెందిన యాసారపు యాదమ్మ శుక్రవారం ఉదయం రోజు మాదిరిగానే వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. వెంటనే చుట్టు పక్కల వారు అప్రమత్తం కావటంతో ప్రమాదం తప్పింది. సుమారు లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు. ఇంటిపై కప్పు, ఫర్నీచర్, విలువైన పత్రాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని బాధితురాలు కన్నీరు మున్నీరుగా విలపించారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు కోరారు.



అమ్మ ఆదర్శ పాఠశాలలో... పనులను సత్వరమే పూర్తి చేయాలి

- ఇన్‌చార్జ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ : నర్మద

నవతెలంగాణ-దంతాలపల్లి

అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చేపట్టిన పనులను సత్వరమే పూర్తిచేయాలని ఇన్చార్జి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నర్మద అన్నారు. శుక్రవారం మండలంలోని బీరిశెట్టిగూడెం, శివారు పంతులుతండా, తూర్పుతండ, రామవరం, పాఠశాలలోని పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతులకు సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలల ప్రారంభానికి ముందే విద్యుత్, తాగునీరు సరఫరా, రంగులు మరుగుదొడ్ల వంటి పనులను పూర్తి చేయించాలని సూచించారు. పాఠశాలలన్నీ మంచి ఆకర్షణీయమైన ఆహ్లాదకరమైన వాతావరణం సంతరించుకోవాలని అన్నారు. వీరి వెంట ఎంపీఓ అఫ్సర్ పాషా, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది ఉన్నారు.



కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

అనతి కాలంలోనే తనను ఆదరించి, భారీ మెజార్టీతో గెలిపించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఎల్లప్పుడూ కంటికి రెప్పల కాపాడుకుంటానని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ఉప్పెరగూడెం గ్రామానికి చెందిన నీలం బుచ్చమ్మ (58) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. మృతిరాలి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఆమె వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, దుంపల కుమారస్వామి, యూత్‌కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్, వేముల వెంకన్న, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.



మోడీ విధానం భవిష్యత్తుకు తీరని నష్టం

నవతెలంగాణ-దంతాలపల్లి

మోడీ అనుసరిస్తున్న విదేశాంగ విధానం భారత భవిష్యత్తుకు తీరని నష్టం కలిగిస్తుందని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్(ప్రజాపంథ) కేంద్ర నాయకులు కెచల రంగయ్య అన్నారు. సీపీఐ (ఎంఎల్)మాస్‌లైన్ (ప్రజాపంథ) జిల్లా రాజకీయ శిక్షణ తరగతులలో భాగంగా దంతాలపల్లి మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో రెండవ రోజు అయిన నేడుజాతీయ-అంతర్జాతీయ పరిస్థితులు- మన కర్తవ్యాలు అనే క్లాసులు బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఆధిపత్యం కోసం ఆయా దేశాల అంతర్గత వ్యవహారాలలో వేలు పెట్టి ఆ ప్రజల ఆగ్రహానికి గురవుతుందని అన్నారు. ముఖ్యంగా పాలస్తీన ప్రజలపై ఉన్మాద ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణ హోమాన్ని మోడీ అమిత్ షాలు బలపరచడం దుర్మార్గం అన్నారు. మోడీ కుటిల ఎత్తుగడలను ప్రజల అర్థం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. విప్లవోద్యమ నిర్మాణం- పని విధానం అనే అంశంపై మరో కేంద్ర నాయకురాలు, కే.రమ మాట్లాడుతూ దేశంలో కొనసాగుతున్న ధనిక పేద అంతరాలను రూపుమాపటానికి కమ్యూనిస్టు సిద్ధాంతం సరైన శాస్త్రీయ పరిష్కారం చూపుతోందని అన్నారు. ఈ క్లాసులలో ప్రిన్సిపాల్‌గా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాప్రందా) జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న, జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, వ్యవహరించగా జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న, బిళ్ళకంటి సూర్యం, కే.రాజేశ్వర్ రెడ్డితో పాటు ఊడుగుల రాములు, బండపల్లి వెంకటేశ్వర్లు, ఉమగాని సత్యం, పాపారావు, జక్కుల యాకన్న, చింతా నవీన్, సెగ్గం యాకయ్య, ఈరెల్లి మల్లేష్, కందాల రంగయ్య, ఈక బిక్షం, వెంకన్న, యాకయ్య, లింగన్న, వెంకటయ్య, మధు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ వార్డు ఆఫీసర్ల నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా గుర్రాల రాములు, కార్యదర్శిగా బోడ మంగిలాల్

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలటీ కార్యాలయంలో విధులు నిర్వహించే వార్డు ఆఫీసర్ల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వార్డు ఆఫీసర్లు కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షుడిగా గుర్రాల రాములు, కార్యదర్శిగా బోడ మంగిలాల్, కోశాధికారిగా టి.రాధిక, ఉపాధ్యక్షుడిగా వేల్పుల వెంకటనారాయణలను ఎన్నుకోవటం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాములు మాట్లాడుతూ సమస్యల సాధన, విధుల్లో సమన్వయం కోసం కమిటిని ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. ప్రతి ఉద్యోగి నిత్య శ్రామికుడే అని, శ్రమైక జీవితంలో అంతా కలిసి కట్టుగా పని చేయాలని సూచించారు. మునిసిపాలిటీలోని తమ సంఘం తరపున సమస్యల సాధనకు కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.




గొల్ల కురుమలకు నగదు బదిలీ చేయాలి

- జీఎంపీఎస్ సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్



నవతెలంగాణ-తొర్రూరు

డీడీలు కట్టిన గొల్ల కురుమల అందరికీ యూనిట్ మొత్తం నగదును బదిలీ చేయాలని గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అశోక్ మాట్లాడారు. గత ప్రభుత్వం గొల్ల కురుమల అభివృద్ధికై ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకం రెండవ విడత పంపిణీ కోసం లబ్దిదారుల వద్ద డబ్బులు లేకున్నా గొర్రెల పంపిణీ జరుగుతుందని నమ్మకంతో అప్పులు తీసుకువచ్చి డీడీలు కట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికి గొర్రెల పంపిణీ చేయలేదని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందనుకుంటే నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం సరికాదని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా కాంగ్రెస్ పార్టీ గొల్ల, కురుమల అందరికీ గొర్రెల పంపిణీ మూడు నెలలలో చేస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేటికీ పంపిణీ చేయకుండా కాలయాపన చేస్తూ, కట్టిన డిడి డబ్బులు తిరిగి వాపస్ ఇస్తామనడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తిరిగి ఇవ్వడం మానుకొని గొల్ల, కురుమ లబ్ధిదారులందరికీ యూనిట్ మొత్తం 1,75, 000 రూపాయలు లబ్ధిదారునికి నగదు బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల గత ప్రభుత్వం అవలంభించిన తీరుపై అనేకమార్లు కలెక్టరేట్ల ముట్టడి, అసెంబ్లీ ముట్టడిలు చేసి కేసీఆర్ ప్రభుత్వ మెడలు వంచి ఒక విడత పంపిణీని చేయించుకున్నామని, రెండో విడతలో డీడీలు కట్టిన ప్రతి గొల్ల, కురుమ లబ్దిదారులందరికీ నగదు బదిలీ చేయకపోతే ప్రస్తుత ప్రభుత్వంపై కూడా ఆందోళన, పోరాటాలు నిర్వహించడానికి వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యకయ్య, జిల్లా నాయకులు జమ్మల శ్రీను, చేను రామకృష్ణ, సర్వీ నాగరాజు, మురళి, ఐలయ్య, వెంకన్న, చేరాలు, మహేందర్, సంతోష్, రాజు, వీరయ్య పాల్గొన్నారు.

విత్తన డీలర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

- వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-గూడూరు

విత్తన పురుగు మందులు,ఎరువుల డీలర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించవలసిందేనని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని మహబూబాబాద్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గూడూరు మండల కేంద్రంలో రైతు వేదికలో డీలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు హాజరైన లక్ష్మీనారాయణ విత్తన విక్రయదారులు నియమ నిబంధనలను వివరించారు. విత్తన డీలర్లు తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా జారీచేసిన వ్యాలీడ్ లైసెన్సును కలిగి ఉండాలని, షాపు పేరు రాసి ఉండాలని, స్టార్ట్ బోర్డు, స్టాక్ బుక్కులను కలిగి ఉండాలని, వాటిని ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ కమిషనర్ ఆదేశించిన అనుసారము ప్రతి విత్తన డీలరు విత్తన విక్రయానికి సంబంధించిన రైతు వారి రిజిస్టర్ మెయింటైన్ చేయాలని తెలిపారు. ఈ రిజిస్టర్‌ను ప్రతి రోజు డీలర్ల వారీగా మండల వ్యవసాయ అధికారి సేకరించి విత్తన విక్రయ వివరాలను జిల్లా వ్యవసాయ అధికారికి సమర్పించాలని పేర్కొన్నారు. విత్తన డీలర్లు అధీకృత డిస్ట్రిబ్యూటర్లు లేదా గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలను మాత్రమే విక్రయించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేని ఇతర రాష్ట్రాలకు సంబంధించిన ఏ పంట విత్తనాలనైనా రైతులకు విక్రయించవద్దని విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎరువుల విక్రయదారులు ఎరువులను ఈపాస్ మిషన్ ద్వారా మాత్రమే విక్రయించాలని, ఈపాస్ స్టాక్, గ్రౌండ్ స్టాక్ ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని తెలిపారు. రైతు సోదరులు వివిధ పంటలకు సంబంధించిన విత్తనాలను తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన లైసెన్సు కలిగిన అధికృత డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని ఏడిఏ లక్ష్మీనారాయణ కోరారు. రైతులు విత్తనాలను కొన్నప్పుడు తప్పకుండా రసీదు తీసుకొని పంట కాలం పూర్తయ్యేంత వరకు రసీదును భద్రపరుచుకోవాలని కోరారు. రైతులు తమకు అనుభవం ఉన్న లేదా చూసిన విత్తన రకాలను మాత్రమే కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న పచ్చి రొట్టె ఎరువుల విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జీలుగా విత్తనాలు ఇప్పటికే గూడూరు మండల కేంద్రంలోని అగ్రోస్ 1, 2 లలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అల్లే రాకేష్, మండలంలోని ఐదు క్లస్టర్ల ఏఈవోలు, డీలర్లు పాల్గొన్నారు.

పెద్దవంగర ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించిన ఎర్ర సబిత

- రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులతో మరోసారి ఎంపీపీ ఎన్నిక



నవతెలంగాణ-పెద్దవంగర

పెద్దవంగర మండల పరిషత్ అధ్యక్షురాలిగా కొరిపల్లి ఎంపీటీసీ సభ్యురాలు ఎర్ర సబిత శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఎన్నికను తొర్రూరు ఆర్డీవో నర్సింహా రావు సమక్షంలో చేపట్టారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నెల 24న నూతన ఎంపీపీ ఎన్నికను నిర్వహించుకోవచ్చని ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో పెద్దవంగర ఎంపీపీగా ఎర్ర సబిత ఎన్నికైనట్లు ఆర్డీవో తెలిపారు. కాగా మండలంలో 9 ఎంపీటీసీ సభ్యుల్లో గతంలో పెద్దవంగర ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్ వ్యక్తిగత కారణాల వల్ల తన పదవికి రాజీనామా చేశారు. వడ్డెకొత్తపల్లి ఎంపీటీసీ సభ్యులు సాయిని ఝాన్సీ, చిట్యాల ఎంపీటీసీ ఈదురు రాజేశ్వరి ఇద్దరు ఎంపీపీ ఎన్నికకు గైర్హాజరయ్యారు. బొమ్మకల్ ఎంపీటీసీ బానోత్ రవీందర్ నాయక్, చిన్నవంగర ఎంపీటీసీ మెట్టు సౌజన్య, అవుతాపురం ఎంపీటీసీ బొమ్మెరబోయిన కల్పన, పోచంపల్లి ఎంపీటీసీ బానోత్ విజయ, గంట్లకుంట ఎంపీటీసీ ఈరెంటి అనురాధ, కొరిపల్లి ఎంపీటీసీ ఎర్ర సబిత హాజరైయ్యారు. ఎర్ర సబితను ఎంపీపీగా రవీందర్ నాయక్ ప్రతిపాదించగా మిగిలిన ఐదుగురు ఎంపీటీసీ సభ్యులు చేతులెత్తి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో పెద్దవంగర ఎంపీపీగా ఉన్న ఈదురు రాజేశ్వరి పై ఆరుగురు ఎంపీటీసీ సభ్యులు తిరుగుబాటు బావుటా ఎగురవేసి, పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో ఏప్రిల్ 16న వైస్ ఎంపీపీగా ఉన్న బొమ్మెరబోయిన కల్పన ఎంపీపీ బాధ్యతలు చేపట్టి, ఇప్పటివరకు పదవిలో కొనసాగారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులతో పెద్దవంగర ఎంపీపీగా ఎన్నికైన ఎర్ర సబితతో అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు, ముత్తినేని శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్‌లు ఎంపీపీ ఎర్ర సబిత వెంకన్నకు శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానించారు.

ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,హనుమండ్ల ఝాన్సీ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి సమన్వయంతో పని చేస్తూ, మండలంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో వేణుమాధవ్, తహశీల్దార్ మహేందర్, ఎంపీఓ సత్యనారాయణ, ఆర్ఐ లష్కర్, ఏఎస్సై విజయ్ రావు, ఆర్డీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ సూరయ్య తదితరులు పాల్గొన్నారు.



గిరి ప్రసాద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-గార్ల

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, సీపీఐజాతీయ మాజీ ఉప ప్రధాన కార్యదర్శి నల్లమల గిరి ప్రసాద్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర సమితి నాయకులు కట్టె బోయిన శ్రీనివాస్ అన్నారు. స్వతంత్ర సమర యోధులు, మాజీ రాజ్యసభ సభ్యులు నల్లమల్ల గిరి ప్రసాద్ వర్ధంతి సందర్భంగా నల్లమల్ల గిరి ప్రసాద్ భవనంలో శుక్రవారం సీపీఐ అధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి మండల కార్యదర్శి జంపాల వెంకన్న, పోతుల నరసింహారావులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో చిన్నతనం లోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన గిరి ప్రసాద్ కమ్యూనిస్టు నాయకుడుగా తుది శ్వాస వరకు ప్రజల పక్షాన పోరాడిన నాయకుడుగా పేరు సంపాదించుకున్నారన్నారు. సాయుధ రైతాంగ పోరాటంలో దళ నాయకుడిగా పాల్వంచలో గిరిజనులను సమీకరించి రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి వారి స్వాధీనంలో ఉన్న వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత ఆయనకే దక్కుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధారావత్ వీరన్న, భీముడు, మాగం లోకేష్, సత్యం, ఉపేందర్ రెడ్డి, రత్నం, క్రాంతి, అశోక్, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.


ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం

గార్ల : ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన తెలుగు, హిందీ, సంస్కృత పరీక్షలకు ప్రథమ సంవత్సరంలో 19 మందికి 18, ద్వితీయ సంవత్సరంలో 8 మందికి 8 మంది విద్యార్థులు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.గోవిందరావు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 గంటల వరకు జరుగనున్నట్లు తెలిపారు. డిఇసి మెంబర్ ఎన్.వీరేంద్ర పరీక్షా కేంద్రం సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ముల్కనూరు వైద్య అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ అధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి సిబ్బందికి వైద్య పరమైన సూచనలు చేశారు.

రాకేష్ రెడ్డిని గెలిపిద్దాం : చిల్ల రామకృష్ణ



దంతాలపల్లి : పట్టభద్రుల ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపొద్దామని మండల సోషల్ మీడియా అధ్యక్షుడు చిల్ల రామకృష్ణ పట్టభద్రులకు పిలుపు నిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కోరుకు పట్టభద్రులైన విద్యావంతులు ఆలోచించాలని, రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.


విద్యుత్ షాక్‌తో డిగ్రీ విద్యార్థి మృతి



లింగాలఘనపురం : మండల కేంద్రానికి గట్టగల్ల ప్రమీల ఆగమల్లయ్య దంపతుల కుమారుడు కరుణాకర్ (20) విద్యుత్ షాక్‌తో మృతి చెందిన సంఘటన మండలంలోని పటేల్‌గూడెం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామంలో ఓ ఇంటి మేస్త్రీ కూలిపనికి వేళ్లారు. పనిచేసి దిగి కాళ్లు చేతులు కడుక్కునే సందర్భంగా మోటారుకు వెళ్లే కరెంటు వైరుపై కాళ్లు ప్రమాదవశాత్తు పడడంతో షాక్ గురైనట్లు ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-మరిపెడ

పట్టభద్రుల ఎన్నికల్లో సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ బలపరిచిన వ్యక్తి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు విసారపు శ్రీపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణ కేంద్రంలోని సాయి సందిపిని ఓకేషనల్ కాలేజీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో అలువాల ఉపేందర్, ప్రజాపతి, కొంపెల్లి సురేందర్‌రెడ్డి, దుగుంట్ల వెంకన్న, ఉప్పలయ్య రాంచంద్రు, కమలాకర్, వెంకన్న, కొమ్ము అనిల్, రమేష్, కాలేజీ అధ్యాపకులు పాలొన్నారు.

దంతాలపల్లి : ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం, టీజేఎస్ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు తండ చిన్న రాములు, ఏరుకొండ యాకయ్య కోరారు. మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తండ చిన్న రాములు, కారు పోతుల అనిల్, మురికి అనిల్, నరేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

గార్ల : నిరుద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గత ప్రభుత్వానికి తెలిసేలా కృషి చేసి సమస్యలపై అవగాహన కలిగిన తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో పట్టభద్రులు గెలిపించాలని సీపీఎం జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ యాకూబ్ పాషాలు కోరారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో సీపీఐ, సీపీఎం పార్టీలు బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరుతూ శుక్రవారం కాంగ్రెస్, సీపీఎం అధ్వర్యంలో పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆచరణ సాధ్యం కాని హామీలతో మోసం చేసి నిరుద్యోగుల జీవితాలను పది సంవత్సరాల పాటు తాకట్టు పెట్టిన బీజేపీ, బీఆర్ఎస్‌లను పట్టభద్రుల ఎన్నికలలో చిత్తుగా ఓడించి, మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఎం పార్టీల నాయకులు భూక్య నాగేశ్వరరావు, ఆడెపు వెంకటేశ్వర్లు, కోలా కుమార్ గౌడ్,కె.వెంకన్న, జి.లెనిన్, బి.రవి, అంబటి వీరాస్వామి, ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు యం. లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్న గూడూరు : కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలిపించాలని చిన్న గూడూరు టౌన్ అధ్యక్షులు బత్తెం రమేష్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలో ఇంటింటా ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీసీ అధ్యక్షుడు జహంగీర్ పాషా, బీసీ సెల్ అధ్యక్షులు గంగారబోయిన శ్రీనివాస్, గాడిపెల్లి జీవన్, ఉప్పలయ్య, యూత్ నాయకులు లింగరాజు, విజయ్ రాజు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి : తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

పట్టభద్రులను పట్టపగలే మోసం చేసిన పాస్ పోర్టు బ్రోకర్ కేసీఆర్, కేటీఆర్ అహంకారంతో తనను విమర్శిస్తూ, ఉస్మానియా, జేఎన్టీయూ, కాకతీయ విద్యార్థులను అవమానించిన కేటీఆర్‌కు ఓటు ద్వారా పట్టభద్రులు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నియోజక వర్గ కేంద్రంలో పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ పట్టభద్రుల స్థానం వద్దనుకుని రాజీనామా చేసిన, మళ్లీ ఇప్పుడు పోటీ చేయడమేంటని మల్లన్న ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు ప్రజలు దేవుళ్లని, ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వమని, కేసీఆర్‌కు, ఆయన కుటుంబానికి మాత్రం ప్రజలంటే బానిసలని విమర్శించారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని ఎవ్వరూ వారి వెంట ఉండే ప్రసక్తి లేదని చెప్పారు. ఎన్నికల ఫలితాల తరవాత కేసీఆర్‌తో పాటు మిగిలిన కుటుంబ సభ్యులు జైలుకు పోవడం ఖాయమని అన్నారు. కేటీఆర్ పట్టభద్రులను ఓటు అడగడం కాదు కదా... వరంగల్ నగరంలోకి అడుగు ఎలా పెడతారో చూస్తానంటూ హెచ్చరించారు. ఎక్కడ యూనివర్సిటీలో చూసిన కేసీఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మలు తగలెడుతున్నారని అన్నారు. జూన్ 4వరకు ఎన్నికల కోడ్ ఉండడంతో కేటీఆర్ మాటలు అలా సాగుతున్నాయన్నారు. ప్రస్తుత ఉపఎన్నికలు ఎందుకొచ్చాయంటే.. బీఆర్ఎస్ పార్టీ మాకు ఈ పదవి వద్దని చెప్పినందుకు, మాకు పట్టభద్రులు అవసరం లేదంటే, కేటీఆర్ ఏమంటారంటే వాళ్ల అభ్యర్థి బిట్స్ పిలానీలో చదివాడంట... వాళ్ల అభ్యర్థి నేను జేఎన్టీయూ, ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలో చదువుకున్నానని పల్లీబఠాణీ అంటూ.. విమర్శిస్తున్నారని, పేద కుటుంబంలో పుట్టి సర్కారు చదువులతో ప్రజా సమస్యలపై పోరాడితే తనపై అక్రమ కేసులు పెట్టారని అన్నారు.. కేసీఆర్ ఇళ్లంతా దొంగలముఠానేనని, కవిత ఎందుకు జైల్లో ఉందో ముఖ్యంగా పట్టబద్రులందరికీ తెలుసునని సారాయి దందా, అక్రమ దందాలు చేసి కేసీఆర్ కుటుంబానికి జైలలే దిక్కువుతుందని అన్నారు.

ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబం చేసిన బాగోతాలు ఒక్కొక్కటిగా బయటకొస్తాయని తొందరపడొద్దు అంటూ హితవు పలికారు. కాంగ్రెస్ రాష్ట్ర యువజన అధ్యక్షులు శివసేనా రెడ్డి మాట్లాడుతూ గత పదేండ్ల పాలనలో బీఆర్ఎస్ నిరుద్యోగ యువతకు మోసం చేసిందని అన్నారు. ప్రశ్నించే ధైర్యం కల్గిన తీన్మార్ మల్లన్న తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శోభారాణి, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ రెడ్డి, జిల్లా నాయకులు బెలిదే వెంకన్న, లింగాజీ, నరేందర్ రెడ్డి, వంగాల జగన్మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, బూర్ల శంకర్, మామిడాల లింగారెడ్డి, కీసర దిలీప్ రెడ్డి, ఎంపిపి మేకల వరలక్ష్మి నరేందర్, జడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు శిరీష్ రెడ్డి, బస్వగాని అనిల్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి : సీజీఎం



నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లాలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎన్పీడీసీఎల్ సీజీఎం మధుసూదన్ విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం విద్యుత్‌శాఖ డీఈ చాంబర్‌లో ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ మల్చూర్, ఆపరేషన్ డీఈ నాగేశ్వరరావు, డీఎంఆర్టీ సదానందం, ఎస్ఏఓ దేవదాస్, ఏడీఈలు, ఏఈలు, సబ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

ముగిసిన ఏఎస్‌ఓల గ్రామీణ పర్యటన



నవతెలంగాణ-గణపురం

ఐదు రోజుల గ్రామీణస్థాయి స్టడీ కోసం వచ్చిన ఆరుగురు ఏఎస్ఓలు పాయల్, మేఘా భారతి, రిషి రాజ్, పూజా సింగ్, శివం కందేల్వాల్, జై ప్రకాష్ పర్యటన ముగిసింది. శుక్రవారం పశు సంవర్థక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ పవన్ పశువర్థకశాఖ పనితీరు విధానం, ప్రభుత్వ పథకాలు, వాటి ఉపయోగాల గురించి వివరించారు. అనంతరం గ్రామపంచాయతీలో వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏఎస్ఓలు మాట్లాడుతూ ఐదు రోజుల పర్యటన విజయవంతంగా పూర్తి చేశామని, గ్రామపంచాయతీ సిబ్బంది చాలా సహాయం చేశారని సంతోషం వ్యక్తం చేశారు. గ్రామస్థాయి స్టడీలో చాలా విషయాలు తెలుసుకున్నామని, గ్రామీణ స్థాయి వాతావరణన్ని పరిశీలించామని అన్నారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు హరిచంద్ర రెడ్డి, ముక్కెర హేమంత్, కరోబార్ రఘు, వేణు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలిపించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ కోరారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని రావి నారాయణరెడ్డి భవన్‌లో సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్‌కుమార్ అధ్యక్షత వహించగా రాజ్‌కుమార్ హాజరై మాట్లాడారు. ఈనెల 27వ తేదీన జరగబోయే ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నని ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి, తీన్మార్ మల్లన్నకు తమ మద్దతు ఉంటుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. నిరుద్యోగం పోవాలంటే కాంగ్రెస్ పార్టీ తీన్మార్ మల్లన్నకు మద్దతు తెలపాలని కోరారు. సీపీఐ నాయకులు రామ్‌చందర్, కొరిమి సుగుణ, నేరెళ్ల జోసెఫ్,పీక రవికాంత్, దొంగల సురేష్, బౌత్ కమలాకర్, సుమలత, సుజాత, వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలి

కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాంబమూర్తి



నవతెలంగాణ-భూపాలపల్లి

వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు క్యాతరాజు సాంబమూర్తి, జిల్లా పార్టీ అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రెడ్డి కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ పట్టభద్రులైన ఓటర్లను కలుస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఅర్బన్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ని, జిల్లా కోశాధికారి వెన్నపు రెడ్డి మహేష్ రెడ్డి,డివిజన్ కమిటీ అధ్యక్షుడు చీర్ల రాజేష్ రెడ్డి, ఐ. ఎన్‌టీయుసి నాయకులు బొడ్డు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి మోత్కూర్ కోటి డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ కార్మికుల సమస్యల సాధనకు విద్యుత్‌శాఖలో అనేక సమస్యల పరిష్కారం కోసం దశల వారి పోరాటాలు చేస్తామని తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈ నెల25న డివిజన ఇంజినీర్లకు, 28 సూపరింటెండెంట్ ఇంజినీర్లకు, 10న సీఎండీలకు వినతిపత్రాలు ఇస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖ కార్మికులు ఆర్టిజన్ల ఉద్యోగుల కన్వర్షన్ మీటర్ రీడర్లు, అన్‌మాన్ కార్మికులను సంస్థలో విలీనం చేయాలన్నారు. జేఎల్ఎంకు, రెగ్యులర్ ఉద్యోగులకు ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు. సబ్ స్టేషన్లలో ఫోర్ ప్లస్ వన్ విధానం అమలు చేయాలని, నైట్ వాచ్‌మెన్‌లను రిక్రూట్ చేయాలన్నారు. తక్కువ సిబ్బందితో రోజు వారీ పని భారం ఎక్కువవుతుందని అన్నారు. డీఏ, ఎరియర్స్ పెండింగ్ ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నివేదించినా పరిష్కారం కావడం లేదని, ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ కోసరి భాస్కర్, గౌరవ అధ్యక్షులు బందు సాయిలు, సీఐటీయూ వర్కింగ్ ప్రెసిడెంట్ భత్తుల రాజేందర్, పడిదల విజేందర్, వడ్డేపల్లి రాజు, దొంగరి సదయ్య ,కోశాధికారి ఎండి అంకుశావళి రాజేందర్, జేఎల్ఎం వేణు, కిషోర్ చందు, మచ్చిక, వెంకటేశ్వర్లు సమ్మయ్య అన్మాన్, రవీందర్, అన్ మ్యాన్ హరిచందర్, జన్ను రవీందర్ యుగంధర్, రేలా నరేష్, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే జీఎస్సార్ ఆధ్వర్యంలో బిక్ష



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం బుద్దారం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణ రావు ఆయన సతీమణి, జెడ్పీటీసీ గండ్ర పద్మ దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం ఆంజనేయ స్వామి మాలధారకులకు బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురుస్వామి ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి, ఆర్ఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ రామ్ నర్సింహారెడ్డి, మండల, యూత్ నాయకులు పాల్గొన్నారు.

దేవాలయానికి విరాళం : గోవర్ధన్‌గౌడ్

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయానికి అభివృద్ధిలో భాగంగా డ్రాయింగ్ మాస్టర్ కడార్ల సదానందం జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, తహసీల్దార్ నాగరాజు రూ.10వేలు విరాళం ఆలయ కమిటీకి అందజేసినట్లు చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్‌గౌడ్ శుక్రవారం తెలిపారు.

తీన్మార్ మల్లన్నను శాసనమండలికి పంపాలి

అధికారం పోయినా కేటీఆర్‌కు అహం పోలేదు

మంత్రి డాక్టర్ దనసరి సీతక్క



నవతెలంగాణ- ములుగు

ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను శాసనమండలికి పంపాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క అన్నారు. ములుగు మండలం ఇంచర్ల ఎంఆర్ గార్డెన్‌లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అధ్యక్షతన నిర్వహించిన ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్లగొండ-ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి మాట్లాడారు. కేటీఆర్‌కు అధికారం పోయినా అహం తగ్గలేదని ఎద్దేవా చేశారు. ప్రజా పాలన అందిస్తున్న ప్రభుత్వం పై కారుకూతలు కుస్తున్నాడన్నారు. రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలే బుద్ధి చెపుతారని అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ... పల్లా రాజేశ్వర్ రెడ్డి దొంగ ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే అని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రచారం పెద్దమ్మలోళ్లు చేసినట్లు ఉన్నదని, వాళ్లను వాళ్లే కొట్టుకుంటున్నారని, ఇక బీజేపీ అభ్యర్థి ముసలాయన అని, ఆయన నల్గొండ పోయే వరకు ఎన్నికలు అయిపోతాయని ఎద్దేవా చేశారు. కేటీఆర్ తనపై కావాలని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నాడని, ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మరన్నారు. మాజీ కేంద్ర మంత్రి, ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్, నియోజకవర్గ ఇంచార్జీ కూచన రవళి రెడ్డి, డాక్టర్ పులి అనిల్ పాల్గొన్నారు.

మెజార్టీతో గెలిపించాలి : మున్నూరు కాపు సంఘం

పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ పిలుపునిచ్చారు. జిల్లాలో రెండవ రోజు శుక్రవారం మున్నూరు కాపుల చైతన్య యాత్ర ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య పటేల్, జిల్లా పిట్టల మధుసూదన్ పటేల్ ఆధ్వర్యంలో ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట్, తాడ్వాయి మండలాల్లో మండల, గ్రామ కమిటీల సహకారంతో కొనసాగింది. జిల్లాలో సమ్మక్క సారలమ్మను దర్శించుకొని ప్రారంభించారు. భద్రాచలం తర్వాత ములుగు జిల్లాను చైతన్య యాత్ర రెండవ జిల్లా యాత్ర విజయవంతంగా పూర్తిచేసిన 9 మండలాల అధ్యక్షులు గ్రామ సంఘాల అధ్యక్షులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవయ్య పటేల్ మాట్లాడారు. సమ్మక్క సారలమ్మ దేవాలయం వద్ద మున్నూరు కాపు నిత్యానసత్రం నిర్మించాల్సి ఉందన్నారు. ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు అశోక్ పటేల్ భూమిని కొని విరాళంగా ఇచ్చేందుకు ముందుకొచ్చాడని, త్వరలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య జిల్లా అధ్యక్షులు పిట్టల మధుసూదన్ పటేల్ ఆధ్వర్యంలో కమిటీ ట్రస్ట్ ఏర్పాటు చేసి భూమి పూజ చేస్తామన్నారు. రాబోయే అన్ని ఎన్నికల్లో మున్నూరు కాపులను ఎక్కువ సంఖ్యలో గెలిపించుకోవాలని తెలిపారు. ములుగు జిల్లా అధ్యక్షుడికి పిట్టల మధుసూదన్ పటేల్ ఇప్పుడు ఉన్న గ్రామ సంఘాలు అనుబంధంగా మహిళా సంఘం, రైతు సంఘం, యూత్ సంఘం ఏర్పాటు చేయాలన్నారు. రైతు కూలీల పిల్లలకు మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు, వ్యాపారం చేసుకోవడానికి ఆర్థిక సహాయం చేయాలని అన్నారు. రైతులందరికీ విద్యాపరంగా చదువుకుంటున్న బాల బాలికలకు ప్రతి జిల్లా కేంద్రంలో హాస్టల్ భవనాలు కమ్యూనిటీ భవనాలు నిర్మాణం కోసం పాలకులకు వినతి పత్రాలిచ్చామన్నారు. నేడు నల్గొండ జిల్లా సూర్యపేటలో ప్రెస్ మీట్ పెట్టి మున్నూరు కాపు చైతన్య యాత్ర పోస్టర్లను ఆవిష్కరిస్తామన్నారు. తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు. తాడ్వాయి, గోవిందరావుపేట్ వెంకటాపూర్, ములుగు మండలాల అధ్యక్షులు కందుకూరి సమ్మయ్య పటేల్, అనిశెట్టి రామకష్ణ పటేల్, మిల్కూరి ఐలయ్య పటేల్, చింత నిప్పుల బిక్షపతి పటేల్, యాదగిరి పటేల్, జెట్టి సోమయ్య పటేల్, పటేల్, శీను పాల్గొన్నారు.

గ్రామస్థాయి పర్యటన ఉద్యోగ జీవితానికి ఉపయోగపడుతుంది



జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

అసిస్టెంట్ సెక్షన్ అధికారులు గ్రామస్థాయి పర్యటన ఉద్యోగి జీవితానికి ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. జిల్లాలో ఐదు రోజుల పర్యటకు విచ్చేసిన కేంద్ర అసిస్టెంట్ సెక్షన్ అధికారుల బృందంతో శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 20 వ తేదీ నుండి 24 వరకు 27మంది అధికారులు జిల్లాలోని భూపాలపల్లి, కాటారం, మహాదేవపూర్, ఘన్ పూర్, రేగొండ మాండలాల్లోని గొర్లవీడు, గంగారం, కాళేశ్వరం, చల్వాయ్, కొడవటంచ గ్రామాల్లో పర్యటించారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించారని అన్నారు. ప్రజల జీవన స్థితిగతులు, ఆర్థిక అంశాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించుకోవడం సంతోషమని అన్నారు. వివిధ రాష్ట్రాల నుండి మారుమూల జిల్లాకు పర్యటనకు విచ్చేసినందుకు ఆయన అధికారులను అభినందించారు. గ్రామస్థాయిలో పరిపాలన గ్రామ పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ చేస్తారని, జిల్లాలో 241 గ్రామ పంచాయతీలుండగా 236 మంది కార్యదర్శులు పని చేస్తున్నారని 5 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. 2023 సంవత్సరం జులై వచ్చిన భారీ వర్షాల వల్ల మొరంచపల్లి, వెంకటేశ్వర్లు పల్లి గ్రామాల్లో చెరువులు దెబ్బతిన్నాయని మరమ్మతులు కు 69 కోట్లు మంజూరు అయ్యాయని, త్వరలో పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. 420 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పన పనులు చేపట్టినట్లు తెలిపారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మహాదేవపూర్, కాటారం, మహాముత్తారం మండలాలకు గోదావరి నది నుండి నీటిని తరలించి చెరువులను నింపానున్నమని తెలిపారు. రూ.2 కోట్లతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించనున్నట్లు తెలిపారు. డీపీఓ నారాయణరావు, డామర్రి చెన్నారెడ్డి మానవ వనరుల విభాగం ప్రోగ్రాం మేనేజర్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



మరుగు దొడ్లు నిర్మించాలి

ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో మరుగు దొడ్లు ఉండాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాలలలో కొనసాగుతున్న పనుల పురోగతిపై విద్యా, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులు, ఏపీఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మరుగు దొడ్లు ఖచ్చితంగా ఉండాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా జిల్లా వ్యాప్తంగా 420 పాఠశాలలో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టినట్టు తెలిపారు. ఇప్పటి వరకు సుమారు రూ.14 కోట్లు మంజూరు చేశామని, జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం సమయానికి అన్ని పనులను పూర్తి చేయాలన్నారు. కొన్ని పాఠశాలలో మన ఊరు మన బడి పథకం ద్వారా బాగు చేయడం జరిగిందని, ఇంకా అక్కడక్కడ పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు అంచనాలు అందిస్తే నిధులు విడుదల చేస్తామని అన్నారు. విద్యార్థుల సంఖ్య కనుగుణంగా మరుగు దొడ్లు నిర్మాణానికి ప్రతి పాదనలు అందిస్తే ఉపాధి హామీ నిధుల ద్వారా వాటిని పూర్తి చేయిస్తామని తెలిపారు. ప్రతి పాఠశాలలో మిషన్ భగీరథ నీటి కనెక్షన్ ఏర్పాటు కొరకు మూడు రోజులలో ప్రతిపాదనలు అందించాలని ఆదేశించారు. జిల్లా, మండల స్థాయిలో ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాలల పర్యవేక్షణ చేయాలని తెలిపారు. పనులకు కమిటీ సభ్యులు తీర్మానం చేసి సంతకాలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఉన్న కేజీబీవి, మోడల్ స్కూల్ లలో మౌలిక వసతుల కల్పన కోసం అంచనాలు తయారు చేసి అందిస్తే నిధులు మంజూరు చేస్తామని అన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఈఓ రామ్ కుమార్, డీఆర్‌డీఓ నరేష్, డీపీఓ నారాయణరావు, ఆర్‌డబ్ల్యూఎస్ నిర్మల, తదితరులు పాల్గొన్నారు

రాకేష్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి





మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రంగాపురం గ్రామంలో పట్టభద్రుల ఓటర్లు, బీఆర్ఎస్ నాయకులతో మండల అధ్యక్షుడు బలుగూరి తిరుపతిరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏనుగుల రాకేష్ రెడ్డి బిట్స్ ఫిలానిలో గోల్డ్ మెడలిస్ట్, సమాజ సేవకోసం ఉద్యోగం వదిలి రాజకీయాల్లోకి వచ్చాడని తెలిపారు. రాకేష్ రెడ్డి చదువుకునే రోజుల్లోనే నిర్మాన్ అనే స్వచ్ఛంధ సంస్థను ప్రారంభించి ఎన్నో జాబ్ మేళాలు నిర్వహించిఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాడని అన్నారు. రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

రాకేష్‌రెడ్డిని గెలిపించుకుంటాం : గండ్రకోట సుధీర్

ములుగు : ఉన్నత విద్యావంతుడు ప్రశ్నించడంలో ఉద్దండుడు పేరు ప్రతిష్టలు సాధించిన బీఆర్ఎస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ



ఎన్నికల మండల ఇన్‌చార్జి గండ్రకోట సుధీర్ తెలిపారు. జిల్లా గ్రంథాలయంలో విద్యార్థులతో ఉన్నత విద్యావంతులు కళాశాల లెక్చరర్స్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి రాకేష్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గండ్రకోట సుధీర్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకగా, పనిచేసే వ్యక్తిగా పట్టభద్రుల ప్రతినిధిగా వారి సమస్యల కోసం ఆయన పనిచే స్తాడని గెలిపించాలని అన్నారు. రాజ మొగిలి, రవిందర్, రమేష్, దేవేందర్, సంతోష్, మాచర్ల ప్రభాకర్, ద్రోణాచారి, మోరే రాజు, యువరాజు, జన్నారపు శ్రీను, రాజు, లింగమూర్తి,కవంపెల్లి పెళ్లి బాబు పట్టబద్రులు తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

గోవిందరావుపేట : ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. రాకేష్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి అన్నారు. ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు చారిత్రక అవసరమని ఎంఎల్‌సి ఎన్నికల ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి అసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ పేర్కొన్నారు. గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు బొల్లం శివ, ఫక్రుద్దీన్, మాజీ సర్పంచ్ దేవనాయక్, మాజీ ఉప సర్పంచ్ అల్లంనేని హనుమంతరావు, వగానాయక్, తదితరులు పాల్గొన్నారు.

గెలిపించుకోవాలి: లక్ష్మణ్ రావు

మంగపేట: వరంగల్-నల్లగొండ-ఖమ్మం పట్టభద్రుల ఎన్నికలలో ప్రతి పట్టభద్రుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. శుక్రవారం ఆ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా నాయకులు బడే నాగాజ్యోతి, లక్ష్మణ్ రావు హాజరై మాట్లాడారు. పట్టభద్రుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి ఉంటాడని గెలిపించాలని కోరారు. పీఏసీఎస్ చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు కాకలమర్రి ప్రదీప్ రావు, తాటి కృష్ణయ్య, చిలకమర్రి లక్ష్మయ్య, చిలకమర్రి రాజేందర్, చిట్టి మల్ల సమ్మయ్య, యడ్లపల్లి నర్సింహారావు, కర్రీ శ్యాంబాబు, మాలికంఠ శంకర్, భూక్య జంపన్న, మండల నాయకులు రఘు,యాలవర్తి శ్రీనివాస్, నరేందర్, నజరాఖాన్, నాగేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.



మల్లూరులో కొనసాగుతున్న సందర్శకుల రద్దీ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని మల్లూరు హేమాచల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి. ఆదిలక్ష్మి చెంచులక్ష్మి సమేతుడైన నరసింహస్వామిని దర్శించుకునేందుకు రాష్ట్రం నలువైపుల నుండి యాత్రికులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో గుట్టపై రద్దీ కొనసాగుతున్నది. శుక్రవారం ఆలయ క్షేత్ర పాలకురాలు దైతకు భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం నుంచి వచ్చిన అమరవాది మురళీకృష్ణమాచార్యుల పురోహిత బృందం ప్రత్యేక పూజలు చేసి సాయంత్రం రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జి కార్యనిర్వాహణాధికారి మహేష్ శనిగల, అర్చకులు రాజశేఖర్‌శర్మ, రాఘవాచారి, వెంకటనారాయణ శర్మ, పవన్ కుమారాచార్యులు, ఈశ్వర్ చంద్ శర్మ, జూనియర్ అసిస్టెంట్ సీతారాములు, రికార్డ్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, శేషు,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసుల పరిష్కారానికి సహకరించాలి

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టి కన్నయ్య లాల్



నవతెలంగాణ - ములుగు

జాతీయ లోక్ అదాలత్‌లో ఎంవీఓపి కేసులు, పెండింగ్ సివిల్ కేసుల పరిష్కారానికి సహకరించాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టి కన్నయ్య లాల్ తెలిపారు. జూన్ 8న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను ఉద్దేశించి, ములుగు జిల్లా ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్స్ స్టాండింగ్ కౌన్సిల్స్, చిట్ ఫండ్ కంపెనీస్, బ్యాంకు మేనేజర్స్‌తో శుక్రవారం సమావేశమై కన్నయ్యలాల్ మాట్లాడారు. రాజీ పడదగు కక్షిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాజీ మార్గం ద్వారా వారి కేసును పరిష్కరించుకునేలా సహాయపడాలని తెలిపారు. లోక్ అదాలత్ పట్ల ఎటువంటి న్యాయ సలహా సూచనల కోసమైనా న్యాయ సేవా అధికార సంస్థలను ఆశ్రయించొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్స్, చిట్ ఫండ్ మేనేజర్స్, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజ్ కుమార్,ఎస్బిఐ మేనేజర్ జనార్దన్, ఏపిజీవి మేనేజర్ రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఓటు వినియోగంపై కళాప్రదర్శన



నవతెలంగాణ -తాడ్వాయి

పట్ట బద్రుల ఓటు వినియోగం, ఎండ తీవ్రత పై జిల్లా కలెక్టర్ డిపిఆర్ఓ ఆధ్వర్యంలో సాంస్కృతిక సారధి రామంచ సురేష్ బృందం శుక్రవారం మండలంలోని కొడిశల, లింగాల గ్రామాల్లో కళా ప్రదర్శన చేపట్టారు. ఆటపాటలతో ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు దరఖాస్తు చేసుకున్న పట్టభద్రులందరూ ఓటు హక్కును వినియోగించుకొని, ఓటింగ్ శాతాన్ని పెంచాలని సూచించారు. ప్రజలందరూ ఉదయంపూటే పనులు చేసుకుని ఎండ దెబ్బ తాకకుండా జాగ్రత్త పడాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, కళాకారులు రామంచ సురేష్,రాగుల శంకర్, గోల్కొండ బుచ్చన్న,ఈర్ల సాగర్, మార్త రవి,కనకం రాజేందర్, బోడ కిషన్,ఉప్పుల విజయ్ కుమార్, పొలిపాక తిరుపతి,రెంటాల కుమార్, గోల్కొండ నరేష్, ఉంద్రాతి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

మొరం అక్రమ తరలింపును అడ్డుకున్న యువత

అక్రమార్కుడిపై కేసు నమోదు

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో గతకొంతకాలంగా చెరువులు, కుంటల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టి సొమ్ము చేసుకుంటున్న చింతకింది వంశీకృష్ణపై పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామ యువత తెలిపిన వివ రాలిలా ఉన్నాయి. వంశీకృష్ణ అక్రమ మొరం దందా కొనసాగిస్తూ అడ్డువచ్చిన గ్రామస్తులను బెదిరింపులకు పాల్పడు తుండగా శుక్రవారం యువకులంతా కలిసి మట్టి తరలిస్తుండగా పోలీసులకు, ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు వంశీకృష్ణకు చెందిన జేసీబీ, ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు దొనకొండ కర్ణాకర్ రెడ్డి, వట్టే రవి కిరణ్ రెడ్డి, వట్టే శ్రీనివాస్ రెడ్డి, కొండ్రెడ్డి రాజిరెడ్డి, రాజనాల రాజిరెడ్డి, కట్కూరి రాజిరెడ్డి ఉన్నారు.



పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ప్రశాంతం

12 కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ

91.05 శాతం హాజరైన విద్యార్థులు

పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు

నవతెలంగాణ-వరంగల్

పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష శుక్రవారం ప్రశాంతంగా జరిగిందని కోఆర్డినేటర్ బైరీ ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ కోఆర్డినేటర్ బైరి ప్రభాకర్ మాట్లాడుతూ వరంగల్ నుండి 3100 బాలురకు గాను 2829 మంది హాజరైనారు. అలాగే 2524 బాలికలకు గాను 2292 మంది హాజరైనారు. మొత్తంగా 5624 మందికి 5121 మంది హాజరై 91.05 శాతం ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు.వరంగల్, హనుమకొండ నగరాలలోని 12 పరీక్షా కేంద్రాలలో ఈ పరీక్షా నిర్వహించారని తెలిపారు.పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందో బస్తు ఏర్పాటు చేశారు. వరంగల్ ప్రభుత్వ పాలి టెక్నిక్ కళాశాల, ఎల్బీ కళాశాల లో పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షా కేంద్రాలను మట్టవాడ ఏసీపీ నంది రాం నాయక్ అదేవిధంగా సిఐ గోపి సందర్శిం చారు. ఈ పరీక్షకు ఎస్ బిటీఈటీ నుండి స్పెషల్ అబ్జర్వర్ టి కష్ణవేణి,హనుమకొండ జిల్లా నుండి ఏ వెంక టేశ్వర్ రావు, బి.వేణుగోపాల్, క్రిష్ట చారి తదితరులు పాల్గొన్నారు.

బల్క్ ఎస్ఎంఎస్‌లపై నిషేధం

జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ ఖమ్మం నల్గొండ శాసనమండలి పట్టభ ద్రుల ఉప ఎన్నికల సందర్భంగా ఈనెల 25 సాయంత్రం 4గంటల నుండి 27సాయంత్రం 4గంటల వరకు రాజకీయ పరమైన బల్క్ ఎస్ఎంఎస్‌లపై నిషేధం విధించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య నేడోక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్-ఖమ్మం-నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికల పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుండి పోటీలో ఉన్న అభ్యర్థులు గాని, రాజకీయ పార్టీలు గానీ ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్‌లు ఇవ్వకూడదని, ఒకవేళ ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి బల్క్ ఎస్ఎంఎస్ లు పంపించి నట్లయితే చట్ట రీత్యా ఎన్నికల నిబంధనల మేరకు తగు చర్య తీసుకోబడుతుందని తెలి పారు.

పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ : సీపీ

నవతెలంగాణ-వరంగల్

ఈ నెల 27న నల్లగొండ, వరంగల్ ఖమ్మం పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిల వరంగల్, హనుమ కొండ, జనగామ144 సెక్షన్ అమలు చేస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ ఖమ్మం పట్టభ ద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను వరంగల్ పోలీస్ కమిష నరేట్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయమైన సం ఘటనలు జరగకుండా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు గాను ఈ నెల 27 ఉదయం 6 గంటల నుండి రాత్రి 8గంటల వరకు 144సెక్షన్ అమలులో ఉంటుందని. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ సభలు, ర్యాలీలు నిషేధం ఉంటుందని, ఎన్నికల వేళ పోలింగ్ కేంద్రాల చుట్టూ గుమిగూడరాదని సూచించారు. పోలింగ్ కేంద్రం నుండి 200 మీటర్ల హద్దును దాటి ఓటర్లు తప్ప ఎవ్వరూ లోపలికి రాకూడదని సూచించారు. కమిషనరేట్ పరిధిలోని ప్రజలు ఈ విషయం పైన దష్టి సారించి పోలీస్ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎవరైనా ఈ నిబంధనలను పాటించకుండా ఇబ్బందులకు గురిచేస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

ఎక్కడ వేసిన గొంగడి అక్కడే..

అస్తవ్యస్తంగా కల్వర్టు నిర్మాణం...

-వచ్చేది వర్షాకాలం... మళ్లీ తిప్పలు తప్పవంటున్న రైతులు

-కొరవడిన అధికారుల పర్యవేక్షణ

- ఏఈపై స్థానికుల ఆరోపణలు

-వివరణకు స్పందించని ఆర్అండ్‌బీ అధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని పొలకమ్మ చెరువు మత్తడి కింద పర్వతగిరి-నెక్కొండ మెయిన్ రోడ్డుపై నిర్మిస్తున్న కల్వర్టు, సీసీ రోడ్డు అస్తవ్యస్తంగా నిర్మిస్తున్నారు. గతేడాది వర్షాకాలం ముందు ఇదే స్థలంలో మూడు వరుసల పైపులైన్లు వేసి కల్వర్టు నిర్మించారు. అయితే అప్పుడు వర్షాలు పడిన సమయంలో పోలకమ్మ చెరువులోకి వర్షపు నీరు ఎక్కువగా వచ్చి మత్తడి పోయడంతో, నీటి ప్రవాహం ఎక్కువైంది. ఆ సమయంలో కల్వర్టు కింది పైపులలో నుండి వాటర్ ఫ్లోటింగ్ ఎక్కువై మెయిన్ రోడ్డుపై నుంచి వరద ప్రవాహం వెళ్లడంతో రోడ్డంతా ధ్వంసమై అప్పుడు రాకపోకలు సైతం నిలిచి పోయాయి. అంతేగాక వరద నీరు చెరువు కింద పొలాలపై నుంచి వెళ్లడంతో పొలాల్లో మట్టి మట్టిదిబ్బలు పేరుకు పోయి రైతులు చాలా నష్టపోయారు. కాగా రైతులు, స్థానికుల కోరిక మేరకు కల్వర్టును ఎక్స్‌టెన్షన్ చేసి పాతవాటికి కొద్ది దూరంలో మరో మూడు పైపులు, ఇంకొంచెం దూరంలో మరోపైపు వేశారు. చెరువు కట్టకు అనుకొని కల్వర్టు వరకు సీసీ రోడ్డు సైతం నిర్మాణం చేస్తున్నారు. అదనపు కల్వర్టు నిర్మాణం, సీసీ రోడ్డు, రోడ్డుకు అటు ఇటు సైడ్‌లకు రివీట్ మెంట్ నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి రూ.45లక్షలు మంజూరైనట్లు ఆర్అండ్‌బీ అధికారులు తెలిపారు. అయితే ఈ కల్వర్టు నిర్మాణం పాత కల్వర్టు కింద వేసిన పైపులకు ఆనుకొని నిర్మాణం చేస్తే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఉండబోవని, అలాకాకుండా పాత కల్వర్టుకి కొద్ది దూరంలో మూడు పైపులతో, ఇంకొంచెం దూరంలో ఒక పైపు వేసి నిర్మాణం చేస్తున్నారని దీంతో వచ్చే వర్షాకాలంలో మళ్లీ తిప్పలు తప్పవని స్థానికులు, రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఆఫీసర్లు కల్వర్టు ఎస్టిమేషన్ వేసేటప్పుడు ఆలోచించకుండా చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాత కల్వర్టు కింద కొత్తగా కొద్ది దూరంలో ప్రస్తుత కల్వర్టు నిర్మాణం చేయడంతో చెరువులో నీరు ఎక్కువైనప్పుడు, ముత్తడి పడిన సమయంలో తిరిగి పాత పరిస్థితి దాపురిస్తుందని, లేదంటే కట్టకు, కల్వర్టు పొడుగుతా మధ్యలో పైపులు వేసిన దగ్గరి వరకు కాలువను వెడల్పు చేయాలని రైతులు కోరుతున్నారు. అంతేగాక పని జరుగుతున్న సమయంలో సంబంధిత ఆర్అండ్‌బీ ఆఫీసర్ల పర్యవేక్షణ కొరవడిందని, దీంతో కాంట్రాక్టర్ పనులను అస్తవ్యస్తంగా నిర్వహిస్తున్నాడని రైతులు ఆరోపిస్తున్నారు. మరో 20 రోజుల్లో పనులు పూర్తి చేయాల్సి ఉండగా ఆఫీసర్లు మాత్రం 80శాతం పనులు పూర్తయ్యాయని చెబుతున్నారని, ఇంకా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా, ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయని, రోడ్డుకు అటు ఇటు రివిట్మెంటు ఇంకా స్టార్ట్ చేయలేదని వాపోతున్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నాయని ఎస్టిమేషన్లో ఇచ్చిన టైములో పనులు పూర్తి చేసేలా ఆఫీసర్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై సంబంధిత ఆర్అండ్‌బీ డీఈ, ఈఈలకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయకపోవడం చర్చనీయాంశం. అధికారులు సమస్యలపై దష్టి సారించి ప్రజలకు అందుబాటులో ఉండాలనే విషయాన్ని కూడా మరిచిపోయి తమ ఇష్టానుసారంగా వ్యవహరి స్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సంబంధిత ఏఈ రత్నశేఖర్‌ను 'నవతెలంగాణ' వివరణ కోరగా పొంతన లేని సమాధానాలు చెబుతూ చివరకు ఫోన్ లిఫ్ట్ చేయకుండా తమ విధులను విస్మరించడం తన భాధ్యతారహితకు నిదర్శనం అని చెప్పొచ్చు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు కల్వర్టు నిర్మాణాన్ని రైతులకు, ప్రజలకు ఉపయోగపడేలా నిర్మించాలని, సంబంధిత కిందిస్థాయి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్



గడువులోగా అమ్మ ఆదర్శ పాఠశాలల అభివద్ధి పనులను పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శుక్రవారం హను మకొండ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న ఇంజనీరింగ్ సంబంధిత పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ హన్మకొండ పరిధి కుమార్‌పల్లిలో గల ప్రభుత్వ ఉర్దూ పాఠశాల, ఉన్నత పాఠశాల తో పాటు అప్పర్ ప్రైమరీ స్కూల్ మచిలీ బజార్, ఉజిలిబేస్‌లోని గవర్నమెంట్ హై స్కూల్ (టీపీటీ), ఉర్దూ మీడియం పాఠశాల లష్కర్ బజార్‌లో గల ప్రభుత్వ అభ్యసన పాఠశాల, హనుమకొండ బస్టాండ్ ప్రాంతంలో గల ప్రభుత్వ పాఠశాలల్లో కొన సాగుతున్న ఇంజనీరింగ్ సంబంధిత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కుమార్‌పల్లి పాఠశాలలో ఇంజనీరింగ్ పనులు పూర్తయిన వెంటనే శానిటేషన్ సిబ్బందిచే పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అభ్యసన పాఠశాలలో పెయింటింగ్ వేయడానికి అంచనాలు రూ పొందించా లని, పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న మైనర్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయా లని సూచించారు. కార్యక్రమంలో బల్దియా ఈఈ రాజయ్య, డీఈలు రవికుమార్, సంతోష్ బాబు, ఏఈలు హరికుమార్, మేనక, రాగి శ్రీకాంత్, సరితతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్ పర్సన్‌లు సునీత, రమాదేవి, వాణి, ప్రధానోపాధ్యాయులు జ్యోతి, శైలజ, సరళ, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ ఫోన్ అప్పగింత

నవ తెలంగాణ-శాయంపేట

మొబైల్ ఫోన్ పోగొట్టుకోగా ఐటీ కోర్ సహాయంతో మొబైల్ ను ట్రేస్ చేసుకుని పట్టుకొని బాధితుడికి అప్ప గించినట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.... మండ లంలోని ప్రగతిసింగారం గ్రామా నికి చెందిన బోయిని పైడి తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. ఇదే విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఈ - కాప్స్ రైటర్ కె. రతీష్ సహకారంతో సిఇఐఆర్ లో మొబైల్ వివరాలు పొందుపరుస్తూ దర ఖాస్తు చేయగా, ఐటీ కోర్ సహాయంతో ఎస్సై ప్రమోద్ కుమార్ మొబైల్ని ట్రేస్ చేసి పట్టుకొని శుక్రవారం బాధితుడు పైడికి మొబైల్ ఫోన్ అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పైడి ఎస్సై ప్రమోద్ కుమార్ కు, పోలీస్ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

సబ్సిడీపై జీలుగ విత్తనాలు

మొగుళ్ళపల్లి : మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రంలో సబ్సిడీపై జీలుగ విత్తనాలు అందుబాటులోకి వచ్చాయని మండల వ్యవసాయ అధికారి సురేందర్ రెడ్డి తెలిపారు. జీలుగబస్తా సబ్సిడీ పోను 30 కిలోలకు 1116 రూపాయలు, 40 కిలోల బస్తాకు 1448 రూపాయలు రైతులు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. 30 కిలోల జీలుగ బస్తా 2.5 ఎకరాలకు, జనుము 40 కిలోల బస్తా 2.5 ఎకరాలకు సరిపోతుందని ఈ పచ్చిరొట్ట వేయడం వల్ల చౌడు భూములలో చౌడు తగ్గి నేల ఆరోగ్యం మెరుగుపడి సమతుల్య స్థితికి చేరుతుందని దీని ద్వారా రసాయనిక ఎరువుల వాడకం తగ్గించవచ్చని తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాలు వేసిన తర్వాత పంట 50% పూత దశలో ఉన్నప్పుడు నేలలో కలియ దున్నడం వల్ల నేలకు అధిక సారం చేకూరుతుందని తెలిపారు.

ధాన్యాన్ని అమ్ముకోవడానికి అన్నదాతల అరిగోస

రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షులు మోహన్ రావు

తాడ్వాయి : ఆరుగాలం కష్టపడి యాసంగి చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి అమ్ముకోవడానికి వస్తే ధాన్యం కొనకుండా నిర్లక్ష్యంగా అధికారులు వివరిస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారని రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు అన్నారు. ప్రభుత్వం, కలెక్టర్ లు తడిసిన ధాన్యాలైన సైతం కొనుగోలు చేస్తామని, చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని చెప్పుతున్నప్పటికీ, మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల లో ధాన్యానికి తేమ శాతం అధికంగా ఉందని (మాక్చుర్లేదు) ధాన్యాన్ని కొనకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఓ వైపు అకాల వానలు భయపెడుతుండగా ధాన్యం రైతు దైన్యస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. తేమ శాతం పేరుతో నాన్న ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన చెందారు.

విత్తన నాణ్యతపై నజర్..?

రైతులు నష్టపోకుండా చర్యలు
ప్రభుత్వ ఆదేశాలు జారీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

నాణ్యత లేని విత్తనాలు కొనుగోలు చేసి రైతులు నష్టపోకుండా ఉండేందుకు ఈ సారి వ్యవసాయశాఖ ప్రత్యేకంగా విత్తన నాణ్యతపై దష్టి సారిస్తోంది.ప్రభుత్వ ఆదేశాల మేరకు విత్తన దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి పత్తి,వరి తోపాటు ఇతర విత్తనాల నమూనాలు సేకరించే పనిలో వ్యవసాయ అధికారులు నిమగ్నమయ్యారు. బిజీ-3 పత్తి విత్తన నియంత్ర ణకు వ్యవసాయ సంచాలకులు, అధికా రులు నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపిస్తున్నట్టుగా తెలుస్తోంది.2024 వానా కాలం సీజన్ నుంచి 2025 మార్చి నెలాఖరు వరకు మొత్తం 350 వరి, పత్తి,కంది ఇతరత్రా నమూనాలు సెలరించాలని ప్రభుత్వం వ్యవ సాయ శాఖకు టార్గెట్ విధించింది. ఈసారి పత్తి విత్తన ధర ప్యాకేట్ పై రూ.11 పెరిగింది. గతేడాది 430 గ్రాముల ప్యాకెట్ ధర రూ.853



ఉండగా.. ఈ ఏడాది రూ.864 కు విక్రయి స్తున్నారు. అలాగే వరి విత్తనాలపై రూ.50 పెరిగింది.హతంలో 1010 వరి విత్తనాల బస్తా (30 కిలోల) రూ.950 ఉండగా.. ఈఏడాది వెయ్యికి విక్రయిస్తున్నారు. దీంతో రైతులపై అదనపు భారం పడనుంది. అలాగే వరి విత్తనాలపై సబ్సిడీకి సంబంధించి ప్రభుత్వం ప్రకటన చేయాల్సి ఉంది.ఎన్నికల కోడ్ అనంతరం సబ్సిడీపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

నకిలీ విత్తనాలపై నిఘా...

గతంలో నకిలీ విత్తనాలు లభించడంతో పాటు అక్రమార్కులపై అధికారులు కేసులు నమోదు చేశారు.ఈ నేపథ్యంలో ఈ ఏడాది కూడా నకిలీ విత్తనాలపై పటిష్ట నిఘా ఉండాలని అధికారులు నిర్ణయించి అందుకు అనుగుణంగా చర్యలు తీసు కుంటున్నారు. పోలీస్ శాఖ సహకారంతో వ్యవ సాయ అధికారులు సమన్వయం చేసుకుంటూ తనిఖీలు చేపట్టేందుకు సిద్ధమైయ్యారు.

జబ్బ వాపు టీకాలు కార్యక్రమంపై పర్యవేక్షణ


నవతెలంగాణ-మహాదేవపూర్



మండలంలోని వివిధ గ్రామాలలో అమలు అవుతున్న గొంతువాపు, జబ్బ వాపు వ్యాధి నివారణ టీకాల కార్య క్రమంలో భాగంగా శుక్రవారం అన్నారం గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న కార్య క్రమాన్ని జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి, డాక్టర్ బి శ్రీదేవి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రస్తుతం జిల్లాలో జోరుగా వానలు కురియని, దోమలు, జోరీ గలు, పిడుదులు, గోమార్ల ఉద్ధతి ఉండటం సహజం అన్నారు. ఇలాంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో పశు వుల్లో, పాడి పశు వుల్లో గొంతువాపు వ్యాధి వ్యాపి స్తుందన్నారు. బర్రెలతోపాటు ఆవులు, మేకలు, గొర్రెలు, గాడిదల్లో ఈ ప్రాణాంతక వ్యాధిక వ్యాపిస్తుందన్నారు. ఫలితంగా మూగ జీవాలు అకాలంగా చనిపోతున్నాయన్నారు. దీని నివారణకు సరైన యాజమాన్య పద్ధతులు పాటించి పాడి పశువులను కాపాడుకోవాలని రైతులకు తగు సూచనలు ఇచ్చారు. అనంతరం మహాదేవ్ పూర్ మండలం పశు వైద్యాధికారి డాక్టర్ రాజబాబు గౌడ్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ఈ నెల 22 నుంచి 31 వరకు నిర్వహిస్తారని అన్నారు. అన్నారం గ్రామపంచాయతీ పరిధిలో గల నందీశ్వర గోశాలలో 300 పశువులకి వ్యాధి నివారణ టీకాలు వేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సిబ్బంది సరళ, లక్ష్మణ్, నాగభూషణం, కళ్యాణ్, గోశాల పర్యవేక్షకులు మాదరి శేఖర్ మరియు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

విత్తన కొనుగోళ్లలో జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు



ప్రస్తుత వానాకాలం పంటల సాగుకు అవసరమైన విత్తనాల కొను గోలు విషయంలో రైతులు సరైన అవగాహన కలిగి ఉండాలని,అలాగే జాగ్రత్తలు పాటించాలని, తద్వారా భవి ష్యత్తులో జరిగే పంట నష్టాలకు తగిన పరిహారాన్ని పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి అత్తె సుధాకర్ సూచించారు. శు క్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో విత్తనాల జాగ్రత్తలపై మాట్లాడారు వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన ఆదికత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, గ్రామాల్లో రాత్రికి రాత్రి వచ్చి విక్రయించే నకిలీ విక్రయిదారుల నుండి ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదన్నారు.బిజి-3 పేరుతో చలామణి అవుతున్న హెచ్ టి పత్తి విత్తనాలకు జి ఈ ఏ సి అనుమతి లేనందున ఈ రకం విత్తనాలను కొనడం, అమ్మడం మరియు సాగు చేయడం నేరమన్నారు.నిర్ణీత ఫార్మాట్ లో ఉన్న బిల్లు (రసీదు) అనగా దుకాణదారుని అడ్రస్ పేరు సీడ్ లైసెన్స్ నంబరు జిఎస్టి నంబరు మొదలగునవి ఉన్న రసీదును మాత్రమే రసీదుగా అంగీకరించాలన్నారు. కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. రసీదు పై విత్తన కంపెనీ పేరు విత్తన రకంపేరు, లాట్ నెంబరు, గడువు తేదీ మరియు డీలర్ సంతకము తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలన్నారు.లూజుగా ఉన్న సంచులు, పగిలిన పాకెట్లు డబ్బాల్లో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదని,గడువు దాటిన విత్తనాలను ఎట్టి పరిస్థితులలో కొనరాదన్నారు. కొనుగోలు చేసిన విత్తన ప్యాకెట్ సంచి డబ్బాలపై సీలు ఉందా లేదాని సరిచూసుకోవాలని తెలిపారు.

మహాదేవపూర్ : ప్రస్తుత వానాకాలం పంటల సాగుకు అవసరమైన విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు సరైన అవగాహన కలిగి ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఏం ప్రభావతి, ఏఈవో ధర్మేంద్ర శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు తద్వారా భవిష్యత్తులో జరిగే పంట నష్టాలకు తగిన పరిహారాన్ని పొందవచ్చన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన ఆదికత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. గ్రామాల్లో రాత్రికి రాత్రి వచ్చి విక్రయించే నకిలీ విక్రయిదారుల నుండి ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదన్నారు. బిజి-3 పేరుతో చలామణి అవుతున్న హెచ్‌టీ పత్తి విత్తనాలకు జిఈఏసి అనుమతి లేనందున కొనడం, అమ్మడం, సాగు చేయడం నేరమన్నారు. నిర్ణీత ఫార్మాట్ లో ఉన్న బిల్లు (రసీదు) అనగా దుకాణదారుడి అడ్రస్ పేరు సీడ్ లైసెన్స్ నంబరు జిఎస్టి నంబరు మొదలగునవి ఉన్న రసీదును మాత్రమే పొదాలన్నారు.)కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రసీదు పై విత్తన కంపెనీ పేరు విత్తన రకంపేరు, లాట్ నెంబరు,గడువు తేదీ మరియు డీలర్ సంతకము తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. లూజుగా ఉన్న సంచులు మరియు పగిలిన పాకెట్లు డబ్బాల్లో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదన్నారు. విత్తన ప్యాకెట్ను బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవడం తద్వారా జన్యు స్వచ్ఛత లోపాల వల్ల లేదా మొలక శాతం తక్కువైనప్పుడు తగిన పరిహారం కోరే హక్కు రైతుకు ఉంటుందని వారు పేర్కొన్నారు

పట్టభద్రులు ఓటు హక్కును పరిశీలించుకోవాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు

ఖమ్మం- నల్గొండ- వరంగల్ ఉమ్మడి జిల్లాల శాసన మండలి ఎన్నికల్లో ఓటు హక్కు నమోదు చేసుకున్న పట్టభద్రులు తమ ఓటు హక్కును పరిశీలించు కోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి తెలిపారు. జిల్లాలో నమోదు చేసుకున్న పట్టభద్రుల ఓటు స్లిప్స్ అందించడం జరిగినదని, ఓటరు స్లిప్ అందని పట్ట భద్రులు https://Ceotelangana.nic.in వెబ్సై ట్‌లో తమ ఓటును పరిశీలించుకోవాలని ఆమె సూచించారు. ఈ వెబ్సైట్ లో పోలింగ్ కేంద్రం తదితర వివరాలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు.

జిల్లాలో 144 సెక్షన్ విధిస్తూ ఉత్తర్వులు జారీ

ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు లో ఉంటుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ములుగు జిల్లా పరిదిలో శాంతి కాపా డటం కోసం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సంఘట నలను నివారించడానికి, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహించడం కోసం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల దష్ట్యా ఈనెల 25 సాయంత్రం 4.00 గంటల నుండి 27 సాయంత్రం 4.00 గంటల వరకు ములుగు జిల్లా వ్యాప్తంగా ఐదుగురు (5) కంటే ఎక్కువ మంది వ్యక్తుల సమావేశాన్ని నిషేధించడం జరిగిందని తెలిపారు. 144 సెక్షన్ అమలులో ఉన్న సమయం లో చట్టవిరుద్ధమైన సమావేశాలపై పూర్తి నిషేధం మరియు బహిరంగ సభల నిర్వహణపై నిషేధం ఉంటుంది అని పేర్కొన్నారు . ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి నేడే చివరి రోజు

పోస్టల్ బాలేట్ వినియోగానికి ఒక్క రోజు మాత్రమే మిగిలి ఉందని, ఓటు హక్కు ప్రాధాన్యతను దష్టిలో ఉంచుకుని పోస్టల్ బాలేట్ పొందిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.వరంగల్ ఖమ్మం నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్భంగా ములుగు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఫెస్లిటేశన్ సెంటర్ నందు శుక్రవారం వరకు 50 మంది పోస్టల్ బాలేట్ వినియోగించుకున్నట్లు తెలిపారు. శనివారం కూడా కలెక్టరేట్ కొనసాగుతున్న ములుగు జిల్లా పరిదిలో ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించామని అన్నారు. శనివారం ఒక్క రోజే అవకాశం ఉందని తప్పని సరిగా ఓటు వేయాలని అన్నారు. పోస్టల్ బాలెట్ పొందిన ఓటరు తిరిగి 13వ తేదీన జరుగనున్న పోలింగ్ ప్రక్రియలో ఓటు హక్కు వినియోగానికి అవకాశం లేదని తెలిపారు. జిల్లాలోని శాఖల వారిగా అధికారులు ఫోకస్ చేసి సిబ్బంది 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటు హక్కు వినియోగానికి సమయం ఉన్నట్లు తెలిపారు.

25సాయంత్రం నుంచి బల్క్ ఎస్ఎంఎస్లు నిషేధం

ఈ నెల 25 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు రాజకీయ పరమైన బల్క్ ఎస్ఎంఎస్‌లపై నిషేధం ఉంటుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని, ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికల పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుండి పోటీలో ఉన్న అభ్యర్థులు గాని, రాజకీయ పార్టీలు గానీ ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వకూడదని ,ఒకవేళ ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపించినట్లయితే చట్ట రీత్యా ఎన్నికల నిబంధనల మేరకు తగు చర్య తీసుకోబడుతుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఆయా రాజకీయ పార్టీలు, మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు సైతం దృష్టిలో ఉంచుకొని 25 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వవద్దని కోరారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలి



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ములుగు ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి కోవలక్ష్మి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మెల్సీ పట్టభద్రుల సన్నాహాక సమా వేశం ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మీనరసింహారావు అధ్యక్షతన జరిగింది. అనంతరం వారు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు 420 మోసాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పాలనను గాలికి వదిలిందన్నారు. గాలి మోటార్ పై ఢిల్లీకి చెక్కర్లు కొడుతున్నారన్నారు. అటువంటి పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి ఉన్నత విద్యావంతుడని ఆదరించాలన్నారు. ఈ సమావేశంలో ఏటూరునాగారం మండల అధ్యక్షుడు గడదసు సునిల్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు కాజాపాష, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కూనూరు అశోక్‌గౌడ్, పోరిక గోవింద నాయక్, కన్నాయిగూడెం మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య పాల్గొన్నారు.







20 ఏండ్లుగా ఎదురుచూపులే !

కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రాజెక్టు పూర్తి కావాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ఈ ప్రాజెక్టును మళ్ళీ ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తి చేయాలి. ఎన్నికల ముందు ఎమ్మెల్యేగా పోటీ చేసిన సీతక్క కూడా ప్రాజెక్టును పూర్తి చేస్తానని ఆయకట్టు రైతాంగానికి స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది. కాలువలు సీసీ నిర్మాణాలు చేసి పూర్తిస్థాయిలో ఆయకట్టు సాగు అయ్యేలా రైతులకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చిన దరిమిలా ఎదురుచూస్తున్నాం.

- ఇక రాంబాబు, రైతు, కర్లపెల్లి గ్రామం

పూర్తి కాని గుండ్ల వాగు ప్రాజెక్ట్
రైతుల పరిస్థితి అగమ్య గోచరం

నవతెలంగాణ-గోవిందరావుపేట

ములుగు జిల్లా గోవిందరావుపేట మండల పరిధి గుండ్ల వాగు కథ కంచికేనా అన్న చందంగా మారింది. సుమారు 20 ఏండ్లు కావస్తున్నా గుండ్ల వాగు రైతుల కలలు సాకారం కావట్లేదు. గత బీఆర్ఎస్ పదేండ్లలో పాలనలో ప్రాజెక్టు నిర్వాహణ పట్ల అంటిముట్టనట్టు వ్యవహరించింది. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం, వైఎస్ రాజశేఖర్ రెడ్డి సుమారు రూ.9కోట్లతో గుండ్ల వాగు ప్రాజెక్టు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ప్రాజెక్టు ఎడమ కాలువ కింద 15 ఎకరాలు కుడి కాలువ కింద 3 ఎకరాలు మొత్తం 4500 ఎకరాల ఆయకట్టు సాగు లక్ష్యంగా నిర్దేశించబడి నిర్మించిన ప్రాజెక్టు ఇది. అప్పటినుండి ఇప్పటివరకు ఈ ప్రాజెక్టు రెవెన్యూ పరిధిలోకి రాకపోగా ఆయకట్టు రైతుల ఆశలు అడియాసలుగానే మిగిలిపోయాయి.

ఎంతో అట్టహాసంగా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ప్రారంభించిన ఈ ప్రాజెక్టు 2006 ఆగస్టు 3న తెగి సంచలనాత్మకంగా మారింది. మానవుల ప్రాణాలకు నష్టం వాటిల్లకపోగా బర్రెలు, గొర్రెలు, విద్యుత్ మోటార్లు, పైపులు కొట్టుకుపోగా భూములు కోతకు గుర్రై ఇసుక మేటలు



పెట్టాయి. రైతుల భూముల్లో రాళ్లగుట్టలు పేరుకుపోయాయి. తెగిన ఈ ప్రాజెక్టు అప్పుడున్న రూలింగ్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీకి ఎంతో చెడ్డ పేరు తెచ్చిపెట్టింది. ప్రతిపక్షాలు ప్రాజెక్టును సందర్శించి ప్రభుత్వాన్ని చివాట్లు పెట్టారు. అప్పుడున్న ప్రభుత్వం ఎమ్మెల్యే పొదెం వీరయ్య అధికారులతో నష్ట నివారణ చర్యలు చేపట్టి మోటార్ల స్థానంలో పైపుల స్థానంలో కొత్త వాటిని అందించగా కొద్దోగొప్పో పరిహారాన్ని రైతులకు అందింజేశారు. నష్ట నివారణ చర్యల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం 2008-9లో రూ.18 కోట్లతో సీసీ కట్ట నిర్మాణాన్ని చేపట్టి ప్రాజెక్టును ఇంచుమించు పూర్తి చేసింది. నాడు తీసిన కాలువలు ఇప్పటివరకు అలాగే ఉండిపో యాయి. ఆ కాలువలలో పిచ్చి మొక్కలు గడ్డి పెరిగి అక్కరకు రాకుండా ఉండిపోయాయి. ప్రాజెక్టు రెవెన్యూ పరిధిలోకి రాకపోవడం వల్ల నాటి నుండి నేటి వరకు ఆయకట్టు ప్రకటించకపోవడం వల్ల ఆయకట్టు చివరి భూములు బీడులు గానే ఉండిపోతున్నాయి. కేవలం ప్రాజెక్టు మొదట ఉన్న భూములకు మాత్రమే సాగునీరు అందుతోంది. చివరి భూములకు అందక ఇబ్బందులు పడుతున్నారు. రైతులే డబ్బులు పోగుచేసుకుని కాలువలను పూడిక తీసుకుని పారించుకుందామన్న ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోతోందని ఆయకట్టు చివరి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టుకు నిర్మించిన తూములలో రెండు తూములు పూర్తిగా శిథిలమై లీకేజీల ద్వారా నీరు వథాగాపో తోందని రైతులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు సుమారు రూ.30 కోట్ల పైచిలుకు వ్యయాన్ని ఈ ప్రాజెక్టు కోసం వెచ్చించింది. అయినా ఫలితం శూన్యమని రైతులు వాపోతున్నారు. నీళ్లు అందుతాయి కదా అని నాట్లు వేసి పంటలు ఎండిపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం పంట కాలువలను పూర్తిస్థాయిలో తయారుచేసి సీసీ నిర్మాణాలు చేపడితే రైతులకు ఉపయోగ ఉంటుందని, తూములను కూడా పూర్తిస్థాయిలో పునర్నిర్మానం చేస్తే నీటి లీకేజీ ని అరికట్టవచ్చని బాధిత రైతులు చెబుతున్నారు.

అమలు కానీ హామీలు..

మంత్రి చందూలాల్ పర్యటించిన సమయంలో ప్రాజెక్టును చూసి మినీ విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేస్తామని గిరిజనులకు ఉపాధి కొరకు పర్యాటక కేంద్రంగా అభివద్ధి చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ నేటికీ అమలు కాకపోవడం శోచనీయం. ప్రాజెక్టు భూసేకరణ లో భాగంగా రూ.2కోట్ల66 లక్షలు రైతులకు పంపిణీ కాకుండా కలెక్టర్ ఆధీనంలో ఉన్నట్లు స్థానిక రైతులు తెలుపుతున్నారు. డబ్బులను కూడా రైతులకు పంపిణీ చేయాలని ప్రాజెక్టుతోపాటు కాలువల నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతాంగానికి కూడా పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రాజెక్టుకు చేరుకునేందుకు సరైన రహదారి సౌకర్యం లేదని. అందుకు అవసరమైన రహదారి నిర్మాణాన్ని కూడా పూర్తి చేయాలని కోరుతున్నారు. ఐటీడీఏ ద్వారా రూ.50లక్షల బీటీ నిర్మాణం ప్రారంభమైందని, దీనిని సీసీ నిర్మాణంగా మార్చాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు మిని సమావేశపు హాలులో ఈ సంవత్సరం మార్చి 2024 లో జరిగిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 10/10 జిపిఏ సాధించిన జడ్పిపి సెకండరీ పాఠశాల పెద్దపూర్ ఊరుగొండ సాహిత్య, కెజిబివి, చిట్యాల కొత్తూరి అంజన, గాంధీనగర్ మహాత్మా జ్యోతి బా పూలే బిసి రెసిడెన్షియల్ బాలికల పాఠశాల గంధం అక్షయ, ముత్యాల అభినయకు టాబ్స్ పంపిణీ చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ముకాముఖీ నిర్వహించి భవిష్యత్‌లో ఏమి కావాలనుకుంటున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంచిగా చదువుకుంటే అవకాశాలు అందివస్తాయని తెలిపారు.



మారుమూల గ్రామాల నుండి ఉన్నత చదువులకు పట్టణాలకు వెళుతున్నారని సౌకర్యాలు, ఎంకరేజ్మెంట్ చేయడం వల్ల మరింత అంకితభావంతో విద్యాభ్యాసం చేస్తారని అన్నారు. ఇంటర్మీడియట్‌లో సబ్జెక్టు పెరుగుతుందని కృషి, పట్టుదల, అంకితభావంతో సబ్జెక్టులో మెలకువలు సాధించాలని సూచించారు. ఐఐటీలలో సీటు సాధించాలని అక్కడ ఉచిత విద్య అందిస్తారని పేర్కొన్నారు. మంచి కంపెనీలు, ప్రభుత్వ శాఖల్లో చక్కటి ఉద్యోగం లభిస్తుందని తద్వారా మంచి వేతనం వస్తుందని తెలిపారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని సూచించారు. ట్యాబులు ఉన్నత చదువులకు ఉపయోగపడతాయని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఈఓ రామ్ కుమార్, కిషన్ రావు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం



జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం చేయాలనీ, రాజి మార్గమే రాజా మార్గం అనే నినాదాన్ని ప్రజల్లో నింపాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణ బాబు అన్నారు. శుక్రవారం జిల్లాలోని పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.... ప్రజల్లో ద్వేష భావాలను తగ్గించి కేసుల్లో రాజీ మార్గాన్ని అలవాటు చేయాలని అన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని ప్రజల్లో నింపాలని, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు , జిల్లా ఎక్సయిజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, డీఎస్‌పీలు సంపత్ రావు, నారాయణ, ఎస్సైలు, సీఐలు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికురాలిపై లైంగిక వేధింపులు దారుణం

- శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్‌ను అరెస్టు చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్‌లోని గాజుల రామారం 25వ సర్కిల్ పరిధిలో మున్సిపల్ కార్మికురాలిపై లైంగిక వేధింపులకు పాల్పడిన శానిటేషన్ ఫీల్డు అసిస్టెంట్ కిషన్‌ను అరెస్టు చేయాలని శ్రామిక మహిళా సమన్వయ కమిటీ(సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర కన్వీనర్ ఎస్వీ. రమ డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని కార్మికురాలిని లైంగికంగా వేధించడం దారుణమని పేర్కొన్నారు. అతన్ని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

డీహైడ్రేషన్ కోసం డబ్ల్యూహెచ్ఓ సిఫార్సు చేసిన ఓఆర్ఎస్

నవతెలంగాణ - హైదరాబాద్



భారతదేశంలో మండుతున్న ఎండలతో పాటుగానే డీహైడ్రేషన్ సమస్యను ఎదుర్కోవడంలో ఒక క్లిష్టమైన సవాలును సైతం ఎదుర్కొంటోంది. ముఖ్యంగా పిల్లలలో మరణాలకు మూడవ ప్రధాన కారణమైన అతిసార కేసుల పరంగా సవాళ్ళను ఎదుర్కొంటుంది. ఓరల్ రీహైడ్రేషన్ సాల్ట్స్ (ఓఆర్ఎస్) ఒక ముఖ్యమైన ఔషధం అయినప్పటికీ, ఇటీవలి ఎన్ఎఫ్హెచ్ఎస్ -5 డేటా అతిసారంతో బాధపడుతున్న పిల్లలలో 60.6% మాత్రమే ఓఆర్ఎస్ ని అందుకుంటున్నారని వెల్లడిస్తుంది, ఇది అవగాహన, సరైన వినియోగం పెరగాల్సిన ఆవశ్యకతను హైలైట్ చేస్తుంది. ఫిలిం నగర్‌లోని మాగ్నా సెంటర్స్‌లోని చీఫ్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ శివరంజని సంతోష్ మాట్లాడుతూ పిల్లలలో డైయేరియా, డీహైడ్రేషన్ సమస్యను నిర్వహించడంలో ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ఎస్) యొక్క ముఖ్యమైన పాత్రను వెల్లడిస్తూ, "డయేరియా కారణంగా వేగంగా శరీరం లో నీటి శాతంతో పాటుగా ఎలక్ట్రోలైట్ నష్టానికి దారితీస్తుంది. ఫలితంగా తీవ్రమైన డీహైడ్రేషన్ కు దారితీస్తుంది. సూటిగానే అయినప్పటికీ శరీరంలో నీటి శాతం, ఎలక్ట్రోలైట్‌లను ఓఆర్ఎస్ పునరుద్ధరిస్తుంది. ఐదేళ్లలోపు పిల్లలను త్వరగా కోలుకునేలా చేసే అత్యంత ప్రభావవంతమైన నివారణ ఇది. ప్రభావవంతంగా మాత్రమే కాకుండా సురక్షితంగా కూడా ఓఆర్ఎస్ ఉంటుందని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. సరైన పరిమాణంలో లేని ఉప్పు లేదా చక్కెర మిశ్రమాలు హానికరం. సరైన డీహైడ్రేషన్ చికిత్సకు నీరు మరియు ఎలక్ట్రోలైట్‌ల యొక్క ఖచ్చితమైన సమతుల్యత అవసరం. సరికానటువంటి రీతిలో ఇంట్లో తయారుచేసిన సొల్యూషన్స్ లేదా అధిక చక్కెర పానీయాలను ఉపయోగించడం వల్ల ఈ సమతుల్యత దెబ్బతింటుంది. ప్రజా అవగాహన ప్రచారం ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క ప్రమాణాలతో కూడిన ఓఆర్ఎస్ సొల్యూషన్స్ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. గుర్తించదగిన బ్రాండ్‌లు అయినటువంటి ప్రోలైట్ ఓఆర్ఎస్, డాక్టర్ మోరేపెన్ ఓఆర్ఎస్, లేదా ఓఆర్ఎస్ వాలైట్ వంటివి ఈ ప్రమాణాలకు కట్టుబడి ఉన్నాయి. డి హైడ్రేషన్ ను ఎదుర్కోవడానికి సురక్షితమైన మరియు సమర్థవంతమైన మార్గాన్ని అందిస్తాయి.

టీఎస్‌యూటీఎఫ్ ఆడిట్ కమిటీ కన్వీనర్

షేక్ మహబూబ్ అలీ ఆకస్మిక మృతి

- ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సంతాపం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆఫీసు బేరర్, ఆడిట్ కమిటీ కన్వీనర్, ఖమ్మం జిల్లా సీనియర్ నాయకుడు షేక్ మహబూబ్ అలీ (60) ఆకస్మికంగా శుక్రవారం మరణించారు.



తీవ్రమైన గుండెపోటు రావడంతో హైదరాబాద్‌లో ఆయన తుదిశ్వాస విడిచారు. దీంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. వచ్చేనెల ఎనిమిదో తేదీన నిర్వహించబోయే తన కుమార్తె వివాహ నిమిత్తం పెళ్లి బట్టలు, ఆభరణాల కొనుగోలు కోసం ఆయన హైదరాబాద్‌కు వచ్చారు. కూకట్‌పల్లిలోని ఒక నగల దుకాణంలో షాపింగ్ చేస్తూ తీవ్రమైన గుండెపోటు తో కుప్పకూలిపోయారు. కుటుంబ సభ్యులు పక్కనే ఉన్న ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మరణించినట్టు వైద్యులు ధృవీకరించారు. సమాచారం తెలిసిన వెంటనే టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి, నాయకులు డి మస్తాన్ రావు ఆస్పత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన భౌతికకాయాన్ని ఖమ్మం పంపించేందుకు సహకరించారు. శనివారం మధ్యాహ్నం ఖమ్మంలో మహబూబ్ అలీ అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

ఆర్థిక క్రమశిక్షణకు మారుపేరు

మహబూబ్ అలీ 1989లో చింతూరు మండలంలో ఉపాధ్యాయునిగా నియమితులయ్యారు. అప్పటినుంచి యూటీఎఫ్‌లో చురుకుగా పనిచేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వివిధ మండలాల్లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా, జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. సంఘం విస్తరణకు విశేష కృషి చేశారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యునిగా, గత రెండేండ్లుగా ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా, రాష్ట్ర ఆఫీసు బేరర్‌గా పనిచేస్తున్నారు. ఆర్థిక క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచారు. జిల్లా, మండల కమిటీల జమా ఖర్చుల నిర్వహణ, ఆడిటింగ్‌పై కార్యకర్తలకు తర్ఫీదునిచ్చారు. సంఘ కార్యక్రమాల్లోనూ, ఆర్థిక వ్యవహారాల్లోనూ ముక్కుసూటిగా వ్యవహరించేవారు. ఉపాధ్యాయుల సర్వీసు విషయాలపై మంచి అవగాహన కలిగి తరగతులను బోధించేవారు. జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆయన ఎంతో కృషి చేశారు. మంచి ఉపాధ్యాయునిగా పనిచేసిన ఆయన అన్ని పాఠశాలల్లోనూ గుర్తింపు పొందారు. ప్రస్తుతం ఆయన ఖమ్మం గ్రామీణ మండలం ఎంవి పాలెం ఉన్నత పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు.

అలీ మరణం ఉపాధ్యాయులకు తీరనిలోటు : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ మహబూబ్ అలీ మరణం ఉపాధ్యాయులకు తీరనిలోటని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి తెలిపారు. ఆయన మరణం పట్ల సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయాం : టీఎస్‌యూటీఎఫ్

నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోవటం సంఘానికి, ఉపాధ్యాయులకు తీరని లోటని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ తెలిపింది. ఆయన మరణం పట్ల టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి సంతాపం, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి

- ప్రభుత్వ పాఠశాలల్లో సరైన వసతుల్లేవ్..
- వ్యాపారంగా మారిన విద్య
- తమిళనాడు, రాజస్థాన్ రాష్ట్రాల్లో బెస్ట్ ఫీజుల నియంత్రణ చట్టం :ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు
- 'రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం-ఆవశ్యకత'పై రౌండ్ టేబుల్ సమావేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో/కాప్రా

రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరిలోని ఈసీఐఎల్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో శుక్రవారం 'రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం - ఆవశ్యకత' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని, చట్టం అమలు కోసం రాబోయే రోజుల్లో పెద్దఎత్తున పోరాటం రూపొందిస్తామని తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ.. ఫీజుల నియంత్రణ చట్టం తీసుకొస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించినా.. ఇప్పటి వరకు ఎలాంటి చొరవా చూపలేదన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 374 విద్యాసంస్థల్లో సర్వే చేసినట్టు తెలిపారు. ప్రజలు విద్యార్థుల ఫీజుల కోసం రూ.వందల కోట్లు ఖర్చు చేస్తున్నట్టు తేలిందన్నారు. ప్రభుత్వ విద్యారంగంపై తల్లిదండ్రులకు నమ్మకం లేకుండా పోయిందని, దీనికి కారణం అక్షరాలా రాష్ట్ర ప్రభుత్వమే అని చెప్పారు. ప్రభుత్వ స్కూళ్లలో సరైన సౌకర్యాలు, సరిపడా టీచర్స్ లేరన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ స్కూల్స్ వర్క్‌షాప్స్ పేరుతో తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో విద్య వ్యాపారమైందన్నారు. ఈ మూడు జిల్లాల్లోనే దాదాపు రూ.82వేల కోట్ల బిజినెస్ నడుస్తోందన్నారు. నర్సరీకే రూ.లక్ష నుంచి రూ.4 లక్షల వరకు వసూలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

15 రాష్ట్రాల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలులో ఉందని, వీటిని మోడల్‌గా తీసుకుని తెలంగాణలోనూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోనే బెస్ట్ ఫీజుల నియంత్రణ చట్టం తమిళనాడు, రాజస్థాన్ రాష్ట్రాల్లో అమల్లో ఉందన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రయివేట్ విద్యాసంస్థల్లో 25 శాతం సీట్లు ఇవ్వాలని ఉన్నా అమలు కావడం లేదన్నారు.

ఎస్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ మాట్లాడుతూ.. ప్రయివేటు, కార్పొరేట్ స్కూల్స్ రూ.వేల కోట్లు దోచుకుంటున్నాయన్నారు. ప్రభుత్వ స్కూల్స్‌ని అభివృద్ధి చేయడం లేదన్నారు. జేవీవీ రాష్ట్ర కార్యదర్శి వరప్రసాద్ మాట్లాడుతూ.. విద్యకు జీడీపీలో 6 శాతం నిధుల కేటాయింపు జరగాలని ప్రతిపాదిస్తే.. రాష్ట్ర ప్రభుత్వం 2.81 శాతం మాత్రమే కేటాయించినట్టు తెలిపారు.

అక్షరాస్యత పెరిగితే ప్రశ్నిస్తారనీ, ఎదురు తిరుగుతారనే కారణాలతోనే ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం లేదని ఆరోపించారు. నేపాల్‌లో 77 శాతం, శ్రీలంకలో 92 శాతం, బాంగ్లాదేశ్‌లో 74 శాతం, పాకిస్థాన్‌లో 58 శాతం అక్షరాస్యత ఉందని తెలిపారు. జపాన్, రష్యాను ఏషియన్ టైగర్స్ అంటారని, ఎందుకంటే అక్కడ 99 శాతం అక్షరాశ్యత ఉందని అన్నారు. ఢిల్లీలో ప్రభుత్వ పాఠశాలలు చాలా బాగున్నాయని, తెలంగాణలోనూ అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్తీక్, రాథోడ్ సంతోష్, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం.వినోద, నాయకులు శారద, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ అన్వర్, ఏఐఎస్ఎఫ్ కాప్రా మండల కన్వీనర్ సతీష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సత్యప్రసాద్, ఏఐవైఎఫ్ నాయకులు ప్రసాద్, మహేష్, స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు శ్రీమన్నారాయణ, ఏఎస్‌రావు నగర్ విజ్ఞాన వేదిక నాయకులు యాదగిరిరావు, జేవీవీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, జిల్లా సహాయ కార్యదర్శులు అవినాష్, కార్తీక్, జిల్లా కమిటీ సభ్యులు మహేశ్వర్, శివ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో అందలం..

ఆరు నెలల్లోనే వక్రబుద్ధి బహిర్గతం

- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు
- అభ్యర్థుల గుణగణాలను పరిశీలించండి : ఎంపీ నామ
- మంచి వ్యక్తులను ఎన్నుకునే సంప్రదాయం : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి
- పట్టభద్రులారా మీ ఓటు వృధా కానీయొద్దు : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ-సత్తుపల్లి

ఆరు గ్యారంటీ పథకాలతో అందలమెక్కిన కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం ఆరు నెలల్లోనే బహిర్గతమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని బోనకల్, పాలేరు నియోజకవర్గంలోని బారుగూడెం గ్రామం, సత్తుపల్లి మండలంలోని ఎంఆర్ గార్డెన్‌లో పట్టభద్రులతో శుక్రవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన సభలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అందరిని మోసం చేసిందన్నారు. గులాబీ జెండా పుట్టిన కాడ్నుంచి ఈ సీటు బీఆర్ఎస్‌దేనన్నారు. ప్రస్తుతం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ఆషామాషీ కావని, ఈ ఎన్నికలు మన పిల్లల భవిష్యతు బాగుండాలని కోరుకొనే ఎన్నికలని తెలిపారు. ఇంతకు ముందు ఎన్నికైన పల్లా రాజేశ్వరరెడ్డి పట్టభద్రుల కోసం నిరంతరం పనిచేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్‌ను కూడా వేయలేక పోయారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగ భృతి ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడేమో ఆ హామీ ఇవ్వలేదని బుకాయిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలవకపోయినా వారికి ఏ ఢోకా ఉండదని, ఒకవేళ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే పట్టభద్రుల పక్షాన మాట్లాడే అవకాశం ఉండదన్నారు. అదే రాకేశ్‌రెడ్డిని గెలిపిస్తే.. అందరి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే దమ్ము అతనికి ఉందన్నారు.ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎవరి గుణం ఎలాంటిదో అందరికి తెలిసిందేనన్నారు. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల గుణగణాలను పరిశీలించి ఎవరికి ఓటెయ్యాలో విజ్ఞులైన పట్టభద్రులు నిర్ణయించుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ.. మీడియాను అడ్డం పెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే వ్యక్తికి ఓటెయ్యాలా, నిరంతరం ప్రజలకు సేవ చేస్తున్న వ్యక్తికి ఓటెయ్యాలా అనే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలతో సంబంధం లేకుండా మంచి వ్యక్తులను ఎన్నుకొనే సంప్రదాయం మనకున్నదని, ఇప్పుడు కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించాలని పట్టభద్రులను కోరారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. రాకేశ్‌రెడ్డిని గెలిపించుకోవడం ద్వారా పేద బిడ్డల భవిష్యతు గొప్పగా మారే అవకాశం ఉంటుందన్నారు. మీ ఓటు వృధా కాకుండా మొదటి ప్రాధాన్యత ఓటును 3వ నెంబరులో ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి వేయాలని కోరారు. ఈ సమావేశంలో ఐదు మండలాల నుంచి బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

'ఇండియా'తోనే సర్వతోముఖాభివృద్ధి

- దేశ ప్రజలు మార్పును కోరుకుంటున్నారు
- మోడీది నియంతృత్వ పోకడ
- ఫరీద్ కోట్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఇండియా బ్లాక్ అధికారంలోకి వస్తే సుస్థిర ఆర్థిక విధానాలతో దేశ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం పంజాబ్ రాష్ట్రంలోని ఫరీద్‌కోట్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. అంతకు ముందు పలు సభలు, సమావేశాల్లో ప్రసంగించారు. డిప్యూటీ సీఎం వరుసగా మూడో రోజు ఫరీద్‌కోట్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో విస్తృతంగా ప్రచారాన్ని కొనసాగించారు. మరోవైపు పార్టీ నేతలను సమన్వయం చేస్తూ సభలు నిర్వహిస్తున్నారు. స్థానిక ఓటర్లతో మాట్లాడి పరిస్థితులను తెలుసుకుంటున్నారు. గత పదేండ్లుగా మోడీ ప్రభుత్వం అనుసరించిన పక్షపాత వైఖరి, వేధింపుల కారణంగా మన దేశం నుంచి అనేక ప్రయివేటు పెట్టుబడులు తరలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ భారం, ఆకస్మిక లాక్‌డౌన్ తదితర నిర్ణయాలు కొద్దిమంది పారిశ్రామికవేత్తలకు కాసుల పంట పండించాయని విమర్శించారు. మోడీ ప్రభుత్వ తప్పిదాల వల్ల దేశ ఆర్థికాభివృద్ధి దెబ్బతిన్నదని చెప్పారు. యూపీఏ హయాంలో దేశానికి పెట్టుబడులు భారీగా తరలివచ్చాయని గుర్తు చేశారు. పారిశ్రామిక వేత్తల్లో నెలకొన్న అపనమ్మకాన్ని రానున్న ఇండియా బాక్ ప్రభుత్వం తొలగిస్తుందని భరోసా ఇచ్చారు. చట్టబద్ధమైన పాలనతో అందరి విశ్వాసాన్ని పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడితే దేశ ఆర్థికరంగం ఒడిదుడుకులకు గురవుతుందనీ, స్టాక్ మార్కెట్లు పతనమవుతాయంటూ బీజేపీ నాయకులు పెట్టుబడిదారుల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నారని విమర్శించారు. అయితే రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు దేశ ప్రజలు ఆసక్తిగా ఉన్నారని తెలిపారు. వారు మార్పును కోరుకుంటున్నారని ఆయన వివరించారు. విద్వేష రాజకీయాలతో దేశం విసిగిపోయిందనీ, ఇప్పుడు సొంత సమస్యల పరిష్కారానికి ఓటర్లు సిద్ధమయ్యారని గుర్తు చేశారు. యువత ఉద్యోగాల కోసం, రైతులు కనీస మద్దతు ధర కోసం, రుణమాఫీ కోసం, మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం స్వావలంబన కోసం, కార్మికులు వేతనాల రక్షణ కోసం, ఇండియా బ్లాక్‌కు ఓట్లు వేస్తున్నట్టు తెలిపారు. ప్రజల మధ్య శతృత్వాన్ని, రాష్ట్రాల మధ్య విద్వేషాలను పెంచేలా ప్రధాని మోడీ ప్రసంగాలున్నాయని ఆక్షేపించారు. మోడీ అన్నీ తానై మొత్తం దేశాన్ని నడపాలనుకోవడం ఆయన నియంతృత్వ పోకడలకు నిదర్శనమన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెనక్కి రప్పించడం, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం వంటి హామీలను బీజేపీ నెరవేర్చలేదని విమర్శించారు. రిజర్వేషన్లు, రాజ్యాంగం అనే ప్రధాన అంశాలే ఎజెండాగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. రాజ్యాంగాన్ని బీజేపీ మార్చాలనుకుంటున్నదనీ, ప్రజాస్వామ్యాన్ని అణిచివేయాలని చూస్తున్నదని విమర్శించారు. అందుకే ఈ ఎన్నికలు దేశానికి చాలా ముఖ్యమైనవి అని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క వివరించారు.

విభజన హామీలు అమలు చేయని మోడీ

- దొడ్డు వడ్లకూ రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇవ్వాలి :సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఏర్పడిన పదేండ్ల కాలంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విభజన హామీలను అమలు చేయలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. తెలంగాణ, ఏపీకి చేసిందేమీ లేదన్నారు. హైదరాబాద్ మఖ్దూంభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ తాచు పాములాంటిదనీ, దానికి తలతోపాటు తోకలోనూ విషం ఉంటుందని చెప్పారు. ఆ పార్టీది దేశాన్ని ఖండఖండాలుగా విభజించే రాక్షస ఆలోచనా విధానమని అన్నారు. మరో వందేండ్ల వరకు తానే ప్రధానిగా ఉంటానంటూ మోడీ చెప్తున్నారనీ, ఇలాంటి నిరంకుశ, నియంతృత్వ, ఏక వ్యక్తి పాలనను ఎక్కడా చూడలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్‌కు చెందిన 25 ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరతారంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రకటించారనీ, దీన్నిబట్టి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందని అంగీకరించినట్టేనని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు కేంద్రం అనేక వాగ్దానాలు చేసిందనీ, విభజన చట్టంలోని బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం, ఐఐఎం, షెడ్యూల్ 9లో సంస్థల విభజన పూర్తి కాలేదని విమర్శించారు. బీజేపీకి 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామంటూ ఆ పార్టీ నాయకులు చెప్తున్నారనీ, మోడీ మాత్రం మార్చబోమంటున్నారని చెప్పారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగించడమంటే రాజ్యాంగ వ్యతిరేకం కాదా? అని ప్రశ్నించారు. ఏదో ఒక పేరుతో హిందూ, ముస్లింల విభజన తీసుకొచ్చి రెచ్చగొట్టేందుకు ప్రయత్నించారని విమర్శించారు. ఇష్టానుసారంగా మాట్లాడుతున్న మోడీపై ఎన్నికల కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకునే పరిస్థితుల్లో లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు ఇండియా కూటమికి అనుకూలంగా ఉంటాయని చెప్పారు. శ్రీరాముని కళ్యాణం జరగకుండానే తలంబ్రాలు పంచడం పాపమని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభానికి కేసీఆర్ పాలన కారణమని విమర్శించారు. మేధావులు, వివిధ రంగాల నిపుణులు, రాజకీయ పార్టీల నాయకుల సలహాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్లాలని సూచించారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును నిర్మించాలనీ, పాలమూరు-రంగారెడ్డిని పూర్తి చేయాలని కోరారు. వరి వేస్తే ఉరి అని చెప్పిన కేసీఆర్‌కు వ్యవసాయం గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. సన్నబియ్యానికి బోనస్ ఇవ్వ డాన్ని స్వాగతిస్తున్నా మనీ, దొడ్డు వడ్లకూ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పశ్యపద్మ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూళ్లలో ప్రవేశాలకు ప్రిన్సిపాళ్లను సంప్రదించండి

- అదనపు సంచాలకులు శ్రీనివాసాచారి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో 2024-25 విద్యాసంవత్సరంలో ఆరో తరగతిలో మొత్తం సీట్లతోపాటు ఏడు నుంచి పదో తరగతి ప్రవేశాలకు సంబంధించి ఖాళీ సీట్ల భర్తీ కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల చేశామని మోడల్ స్కూళ్ల అదనపు సంచాలకులు ఎస్ శ్రీనివాసాచారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతనెల ఏడో తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించామనీ, 62,983 మంది దరఖాస్తు చేస్తే 51,877 (82.37 శాతం) మంది విద్యార్థులు హాజరయ్యారని పేర్కొన్నారు. విద్యార్థుల మార్కులు, ర్యాంకులు, మెరిట్ జాబితాను పాఠశాల వారీగా రూపొందించి సంబంధిత మోడల్ స్కూళ్ల ప్రిన్సిపాళ్లకు పంపించామని వివరించారు. పరీక్షకు హాజరైన విద్యార్థులు ప్రవేశాలకు సంబంధిత మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్లను సంప్రదించాలని సూచించారు. దరఖాస్తు ఫారం, హాల్‌టికెట్‌తోపాటు అవసరమైన ధ్రువపత్రాలను తీసుకెళ్లాలని కోరారు. ఇతర వివరాలకు telanganams.cgg.gov.in వెబ్‌సైట్‌నుసంప్రదించాలని సూచించారు.

ఎడ్‌టెక్ లీడ్‌లో సిబిఎస్ఇ టెన్త్ పరీక్షలో 90% స్కోర్ చేసిన విద్యార్థులు 80 శాతం



నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశంలోని ప్రముఖ స్కూల్ ఎడ్‌టెక్ లీడ్ కు చెందిన 10వ తరగతి విద్యార్థుల 2024 సంవత్సరపు బ్యాచ్ , సిబిఎస్ఇ బోర్డు పరీక్ష ఫలితాల్లో అపూర్వ ఫలితాలను సాధించింది. గతేడాది 90 మంది విద్యార్థులు 90% కంటే ఎక్కువ మార్కులు సాధించగా, ఈ ఏడాది 161 మంది లీడ్ విద్యార్థులు 90% కంటే ఎక్కువ మార్కులు సాధించారు. లీడ్ పాఠశాలలకు వివరణాత్మక పాఠ్య ప్రణాళికలు, ఉపాధ్యాయులకు అవసరమైన వనరులు, అభ్యాస పరీక్షలు మరియు విద్యార్థులకు మాక్ పరీక్షలను నిర్వహించటం ద్వారా బోర్డు పరీక్షలకు సిద్ధం చేస్తుంది. అదనంగా, లీడ్ యాప్ విద్యార్థులకు అపరిమిత అభ్యాస అవకాశాలను అందిస్తుంది, వారి పరీక్ష కు సిద్ధం కావటంలో మరింతగా మద్దతు ఇస్తుంది. సంగారెడ్డిలోని సెయింట్ పీటర్స్ హైస్కూల్‌కు చెందిన గైని అక్షయ, రాచపూడి శ్రీ చార్వి మోహన నివేదిత, లాడే సర్వేష్ కుమార్, మందా సాత్విక్, రెడ్డిగారి శ్రీజ వరుసగా 98%, 97%, 96%, 95% మరియు 95% సాధించడం గమనార్హం. అనేక మంది లీడ్ విద్యార్థులు గణితం, సాంఘిక శాస్త్రం మరియు సంగీతం వంటి సబ్జెక్టులలో 100 మార్కులు సాధించారు.

జెన్ ఏఐపై బైన్ అండ్ కంపెనీ మెటా రిపోర్ట్

నవతెలంగాణ - హైదరాబాద్

పెద్ద, చిన్న వ్యాపారాలలో సంభాషణాత్మక సందేశ ప్లాట్ఫారమ్ల స్వీకరణ వేగవంతం కావడంతో, ఉత్పాదక ఏఐ పరివర్తన శక్తి వ్యాపారాలను సంభాషణ ఆధారిత వాణిజ్యం వైపు మళ్లిస్తోంది. తాజాగా విడుదల చేసిన బైన్ అండ్ కంపెనీ, మెటా 'విన్ విత్ కన్వర్సేషన్స్' నివేదిక ప్రకారం, సమీక్ష నిర్వహించిన పెద్ద సంస్థలలో 70% ఇప్పటికే సంభాషణ ప్లాట్ఫారమ్లను ఉపయోగించి తమ వినియోగదారులలో సగం మందితో అనుసంధానమై ఉన్నాయి. అంతేకాకుండా, సమీక్ష నిర్వహించిన పెద్ద సంస్థలలో 60% మంది రానున్న 3-4 ఏళ్లలో సంభాషణ ప్రయాణాలపై తమ వ్యయాన్ని పెంచాలని యోచిస్తున్నాయి. ఈ నివేదిక, తుది వినియోగదారులు, వ్యాపారాల సమీక్ష ఆధారంగా, ఎంటర్ప్రైజెస్, చిన్న వ్యాపారాలు, డిజిటల్ వినియోగదారుల మధ్య సంభాషణ ప్రయాణాలకు సంబంధించిన అభిప్రాయాలను విశదీకరిస్తుంది. జెన్ ఏఐ ఈ దార్శనికతకు కేంద్రంగా ఉంటుందని మెటా హెడ్ ఉపాధ్యక్షురాలు సంధ్యా దేవనాథన్ తెలిపారు.

కొత్త స్మార్ట్ ఫోన్ పోకో ఎఫ్6 5జీ విడుదల

నవతెలంగాణ - హైదరాబాద్

జెన్ జీ ట్రెండ్సెట్టర్ల కోసం మధ్య-శ్రేణి విభాగంలో ఫ్లాగ్షిప్ స్మార్ట్ ఫోన్ అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి కట్టుబడిన పోకో తాజాగా న్యూఢిల్లీలో జరిగిన హై వోల్టేజ్ ఈవెంట్లో భారతదేశంలో పోకో ఎఫ్6 5జీని విడుదల చేయడం ద్వారా తన ఎఫ్ సిరీసన్ను అప్గ్రేడ్ చేసింది. పోకో ఎఫ్6 5 భారతదేశంలో అత్యంత ఎదురుచూస్తున్న స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ 3 ప్రాసెసర్ని కలిగి ఉండగా, జెన్ జీ గేమర్లు, ఫోటోగ్రఫీ ప్రియులు, టెక్ ప్రేమికులను ప్రత్యేకంగా ఆహ్లాదపరిచేలా తయారు చేశారు. పోకో ఎఫ్ సిరీస్ స్మార్ట్ఫోన్ మార్కెట్లో తనకంటూ ప్రత్యేక స్థానంతో, సరసమైన ధరలో అగ్రశ్రేణి పనితీరును అందిస్తుంది. ఇది అందుబాటులో ఉండే ఆవిష్కరణకు చిహ్నంగా నిలుస్తూ, మధ్య-శ్రేణి ఫోన్ల కోసం నిరంతరంగా అంచనాలను పునర్నిర్వచిస్తుంది. ఈ సంప్రదాయాన్ని సమర్థిస్తూ, పోకో ఇప్పటివరకు ప్రవేశపెట్టిన అత్యంత పనితీరు కేంద్రీకృత స్మార్ట్ఫోన్ గా పోకో ఎఫ్6 5జీను తయారు చేసినట్లు పోకో ఇండియా కంట్రీ హెడ్ హిమాన్షు టాండన్ తెలిపారు.

గృహ ఫైనాన్సింగ్‌లో దూసుకుపోతున్న ఐఐఎఫ్ఎల్

నవతెలంగాణ - హైదరాబాద్

ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ ఏయూఎంలో రూ.35,000 కోట్లను అధిగమించి సరసమైన గృహ ఫైనాన్సింగ్లో భారతదేశపు అగ్రశ్రేణి ప్రొవైడర్గా అవతరించింది, ఎఫ్వై23లో రూ.28,512 కోట్లకు, ఎఫ్వై24లో రూ. 35,499 కోట్లకు, ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తన అసెట్ అండర్ మేనేజ్మెంట్ (ఏయూఎం)లో 25% పెరిగింది. ఇది సగటు టిక్కెట్ పరిమాణం రూ. 14.26 లక్షలతో భారతదేశపు అతి పెద్ద సరసమైన హౌసింగ్ ఫైనాన్స్ సంస్థగా మారింది. మే 6, 2024 నాటి ఎక్స్ఛేంజ్ రిపోర్టింగ్ ప్రకారం, అబుదాబి ఇన్వెస్ట్మెంట్స్ అథారిటీ ద్వారా 20% వాటాతో ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్, ఎఫ్వై23లో రూ.2,712 కోట్ల నుండి ఎఫ్వై24లో రూ.3,317 కోట్లకు పెరిగి, 23% వైఓవై వృద్ధిని నమోదు చేసింది. పన్ను తర్వాత లాభం ఎవై23లో రూ.768 కోట్ల నుండి రూ.24లో రూ.10 కోట్లకు 2% పెరిగింది. నికర వడ్డీ మార్జిన్లు 80 బేసిస్ పాయింట్లు మెరుగుపడ్డాయి. దేశంలోని అన్ని సరసమైన హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలలో కంపెనీ అతి తక్కువ ఖర్చు-ఆదాయ నిష్పత్తులను నిర్వహిస్తోందని సంస్థ సీఈఓ మోను రాత్రా తెలిపారు.